# న్యాయ సేవా అదిందించడం బాధ్యత....పొందడం హక్కు




ప్రస్తుతం సామాన్యులకు న్యాయం అందే విషయంలో ఎన్నో అపోహలు ఉన్నాయి. న్యాయం అనేది సామాన్యులకి సరైన న్యాయం అందుతుందా అంటే ప్రజల్లో వివిధ రకాల ప్రలోబాలతో, సతమత లోనవుతూ అందడం లేదని మాటే వినిపిస్తుంది. ఎందుకంటే ఎక్కడ చూసిన డబ్బు అనే మాట శాంతంగా వినిపిస్తూ, ఉన్నవాడికే న్యాయం లేనోడికి అందడం కష్టమే అనే స్థాయి ప్రజల మదిలో మెదిలే మొదటి ఆలోచన.

సామాన్య ప్రజలు ఎక్కడికెళ్లినా, ఏ అధికారిని కలవాలన్న, మాట్లాడాలన్న, ఏ పనులు చేయాలన్న ఏదో ఒక రకమైన ఆలోచనతో ముందుండేది బయమే. ఆ భయమే ప్రజలకి న్యాయం కోసం గడప దాటాలంటే ఆలోచింపజేస్తుంది. ఎందుకంటే వారికి డబ్బు ఉన్నది, మన దగ్గర న్యాయం ఉన్న గెలవము అనే అపోహతో ప్రజలు జీవనం సాగిస్తున్నారు. ఇలాంటి ఆలోచనలు పక్కన పెడితే ఎలాంటి సమస్యకైనా న్యాయం జరుగుతుంది అనే భావన సామాన్యుల మదిలో మేదలాలి అంటే న్యాయ వ్యవస్థ చేసే కార్యక్రమాలు ముందడుగు పడి న్యాయం తెర చాటున కాదు బహిర్గతంగా కనిపించేలా అధికారులు, వ్యవస్థలను ప్రజల ముందుట ముఖాముఖి గా ఉన్నప్పుడే ఈ అపోహలకు కట్టడి చేయవచ్చు దానికి అనుగుణంగానే చర్యలు ఉండాలనేది నా అభిప్రాయం.....

ప్రజల్లో ఈలాంటి అపోహలు లేకుండా చేయడానికి కొన్ని చట్టాల రూపాలలో వస్తుంటాయి. అందులో భాగంగానే మన ముందుకొచ్చిన "లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్" ఈ చట్టం ఉచితంగా న్యాయ సహాయం, సలహాలు, సూచనలు, వివాదాల పరిష్కారం, మధ్యవర్తిత్వం వంటి కార్యక్రమాలు చేపడుతుంది. లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్ భారతదేశ జాతీయ న్యాయ సేవల అథారిటీ దాని నిబంధనల ప్రకారం 1995 నవంబర్ 09 నాటి నుండి ఉచిత న్యాయ సహాయం మరియు అవసరమైన వారికి సలహాలు, మధ్యవర్తిత్వం మరియు సామరస్యం ద్వారా కేసులను పరిష్కరించడం వంటి కార్యకలాపాలను చేపట్టింది

**చట్టం ఏర్పాటు మరియు అమలు**

ఈ చట్టం నవంబర్ 9, 1995న అమల్లోకి వచ్చిన లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్-1987 జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం నవంబర్ 9న జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకుంటారు. జాతీయ న్యాయ సేవల దినోత్సవం నాడు, రాష్ట్ర న్యాయ సేవల అధికారులచే న్యాయపరమైన అవగాహన శిబిరాలు నిర్వహిస్తారు. ఉచిత న్యాయ సహాయం లభ్యత గురించి ప్రజలకు తెలియజేయడానికి, లీగల్ సర్వీసెస్ అథారిటీలు అందించే వివిధ సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం మరియు ఉచిత న్యాయ సహాయం వంటి ప్రత్యామ్నాయ వివాద పరిష్కార పద్ధతులు రూపొందించబడ్డాయి. ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి ప్రత్యేక చట్టాలు ఏవీ రూపొందించబడలేదు. 11 అక్టోబర్ 1987న, లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్-1987 అమలులోకి వచ్చింది. ఈ చట్టం 9 నవంబర్ 1995న అమలు చేశారు. భారతదేశ జాతీయ న్యాయ సేవల అథారిటీ దాని నిబంధనల ప్రకారం 5 డిసెంబర్ 1995న ఏర్పాటు చేయబడింది. ఉచిత న్యాయ సహాయం మరియు అవసరమైన వారికి సలహాలు, మధ్యవర్తిత్వం మరియు సామరస్యం ద్వారా కేసులను పరిష్కరించడం వంటి కార్యకలాపాలను చేపట్టింది. ఇది భారతీయ న్యాయస్థానాల పెండెన్సీ లోడ్ (బ్యాక్‌లాగ్)ను తగ్గించడంతో పాటు అవసరమైన న్యాయవాదులకు న్యాయాన్ని పొందేందుకు ఒక ప్రత్యేకమైన ప్రయత్నంగా ఉన్నది. ప్రతి రాష్ట్రం యొక్క న్యాయ సేవల అధికారులు రాష్ట్ర, జిల్లా స్థాయి మరియు తాలూకు స్థాయి సంస్థల ద్వారా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు.

లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చట్టంలోని వివిధ నిబంధనల గురించి మరియు లిటిగేట్‌ల హక్కు గురించి ప్రజలకు తెలియజేయడానికి న్యాయ సేవా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రతి అధికార పరిధి లోక్ అదాలత్‌లు, న్యాయ సహాయ శిబిరాలు మరియు న్యాయ సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

**జాతీయ న్యాయ సేవల దినోత్సవ చరిత్ర, ప్రాముఖ్యత**

లీగల్ సర్వీస్ అథారిటీస్ యాక్ట్ -1987 జ్ఞాపకార్థం ఆమోదించబడిన జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 9న భారతదేశంలో జరుపుకుంటారు. ఈ చట్టం రెండు నెలల తర్వాత అమలులోకి వచ్చింది, దాని ప్రారంభ తేదీ నవంబర్ 9, 1995. అప్పటి నుండి వివిధ భారతీయ రాష్ట్రాలు న్యాయ సేవలపై అవగాహన పెంచే లక్ష్యంతో న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి.

లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్‌లోని వివిధ సెక్షన్‌ల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు చట్టం ఆమోదించిన రోజును గుర్తుంచుకోవడం కూడా ఈ దినోత్సవాన్ని జరుపుకోవాల్సిన అవసరం ఉంది. భారతదేశంలో న్యాయ సహాయ కార్యక్రమాలకు చట్టబద్ధమైన పునాది అవసరం 1987లో లీగల్ సర్వీసెస్ అథారిటీస్ చట్టం ఆమోదించడానికి దారితీసింది.

దేశంలోని తక్కువ-ఆదాయ జనాభాలోని సభ్యులకు అర్హత కలిగిన మరియు ఉచిత న్యాయ సహాయం అందించడానికి చట్టం సహాయం చేస్తుంది. ఏదైనా వివాదాల పరిష్కారానికి లోక్ అదాలత్‌ల ఏర్పాటుకు కూడా చట్టం అందిస్తుంది. 1995లో స్థాపించబడిన న్యాయ సేవల దినోత్సవాన్ని ఏటా నవంబర్ 9న జరుపుకుంటారు. అక్టోబర్ 2, 2021న ప్రారంభించబడిన పాన్ ఇండియా క్యాంపెయిన్‌లో ఇంటింటికీ కార్యకలాపాలు, న్యాయపరమైన అవగాహన మరియు విద్య, మొబైల్ వ్యాన్ కార్యకలాపాలు మరియు న్యాయ సహాయ క్లినిక్‌లు ఉన్నాయి. నవంబర్ 8-11 మరియు నవంబర్ 15-18, 2021 వరకు జరిగిన న్యాయ సేవల వారోత్సవాలు నిర్వహించడంతో 38 కోట్ల మందికి పైగా ఈ సమాచారం అందుకున్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ నవంబర్ 9, 2021న దేశవ్యాప్తంగా రోజును గుర్తించింది. మహిళలు, వికలాంగులు, పులిసిన తెగలు, పిల్లలు, ఎస్సీలు, మానవ అక్రమ రవాణాకు గురైన వ్యక్తులు మరియు ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రభావితమైన వారితో సహా అర్హులైన వ్యక్తులకు ఉచిత న్యాయ సహాయం అందించడం న్యాయ సహాయ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యంగా పెట్టుకునీ, చట్టపరమైన యంత్రాంగాన్ని సమర్థవంతంగా నిర్వహించడం మరియు ప్రమేయం ఉన్న అన్ని పక్షాలకు సమాన న్యాయాన్ని అందించడమే లక్ష్యంగా పెట్టుకుని, ప్రభుత్వ అధికారులు ఉచిత చట్టపరమైన సేవలను అందించడానికి చట్టపరమైన క్లెయిమ్‌లను స్వీయ-సృష్టించుకుంటారు. అటువంటి సేవలకు చట్టపరమైన సాకు లేదని పేర్కొన్నారు. రాజ్యాంగ నిబంధనలు

రాజ్యాంగ బద్ధంగా, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39ఎ, భారత రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలలో భాగంగా రూపొందించబడింది, వివక్ష లేకుండా పౌరులందరికీ న్యాయాన్ని అందించడానికి న్యాయ వ్యవస్థల సరైన పనితీరుకు హామీ ఇవ్వడం రాష్ట్ర విధి. ఆర్థిక లేదా ఇతర వైకల్యం కారణంగా పౌరులలో ఎవరికీ పౌరసత్వం న్యాయం పొందకుండా ఉండకూడదని నిర్ధారించడానికి తగిన చట్టం లేదా పథకాలను అందించడం ద్వారా లేదా ఏ విధంగానైనా రాష్ట్రం ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తుంది.

**చట్టాలకి అనుగుణంగా సమానత్వం**

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14 మరియు 22(1) ప్రకారం చట్టపరమైన వివక్ష లేకుండా మరియు పౌరులు మరియు నివాసితులందరికీ సమానత్వంతో న్యాయం అందించే స్వతంత్ర న్యాయవ్యవస్థను నిర్ధారించడానికి రాష్ట్రం కూడా బాధ్యత వహిస్తుంది. భారతదేశంలో న్యాయ సేవలను అందించే సంస్థలు నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అనేది చట్టానికి అనుగుణంగా న్యాయ సేవకు సంబంధించి ప్రమాణాలను రూపొందించడానికి మరియు విధానాలను అందించడానికి మరియు గరిష్ట సముచితమైన మరియు సరసమైన న్యాయ సేవల కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి అత్యున్నత సంస్థగా ఏర్పాటు అయింది. భారతదేశంలోని న్యాయ వ్యవస్థ యొక్క చట్రంలో ప్రధాన న్యాయమూర్తి యొక్క స్థానం ప్రధాన న్యాయమూర్తికి చెందినది. ఇంకా, ఇది ఎన్జీఓ లు మరియు రాష్ట్ర న్యాయ సేవల అధికారులకు న్యాయ సహాయ కార్యక్రమాలు మరియు ప్రాజెక్ట్‌లను అమలు చేయడానికి మరియు నిర్వహించడానికి వారికి సహాయం చేయడానికి నిధులు మరియు గ్రాంట్‌లను అందిస్తుంది.

**స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ**

రాష్ట్రంలో లోక్ అదాలత్‌లను నిర్వహించడం, సమాజానికి న్యాయ సహాయం అందించడం మరియు సెంట్రల్ అథారిటీ యొక్క ఆదేశాలు మరియు విధానాలను అమలు చేయడం నేషనల్ లీగల్ సెల్ అథారిటీ యొక్క కీలక పాత్ర. సుప్రీం దాని పోషకుడు అధిపతి మరియు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలో ఉంటుంది.

జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ

జిల్లా న్యాయ సహాయ ప్రణాళికలు మరియు కార్యక్రమాలను అమలు చేయడానికి ప్రాంతీయ జిల్లా కోసం ప్రతి జిల్లాలో సృష్టించబడింది. న్యాయస్థానాల సంఘం అయినందున, దీనికి జిల్లా జడ్జి రూపంలో ఎక్స్-అఫీషియో ఛైర్మన్ ఉన్నారు.

తాలూకా న్యాయ సేవల కమిటీలు

తాలూకాలో న్యాయ సేవల పొడిగింపు మరియు లోక్ అదాలత్‌ల ఏర్పాటుకు సంబంధించిన ఫంక్షనల్ మెకానిక్‌లను సమకాలీకరించడం కోసం ప్రతి తాలూకా లేదా మండలం లేదా తాలూకా లేదా మండలాల సమూహం కోసం ఏర్పాటు చేయబడింది. ప్రతి తాలిష్ కమిటీకి ఒక ఎక్స్-అఫీషియో ఛైర్మన్ నాయకత్వం వహిస్తారు, అతను నిర్దిష్ట కమిటీ ప్రాంతంలో పనిచేస్తున్న ఉన్నత స్థాయి సివిల్ జడ్జి అయి ఉంటారు.

**ఉచిత న్యాయ సేవలను పొందేందుకు అర్హులేవరు**

1). మహిళలు మరియు మైనర్ పిల్లలు

2). ఎస్సీ మరియు ఎస్టీ పారిశ్రామిక కార్మికుల సభ్యులు

3). పారిశ్రామిక విపత్తులు, భూకంపాలు, హింసాత్మక నేరాలు, వరదలు మరియు కరువుల బాధితులు.

4). వైకల్యాలున్న వ్యక్తులు

వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు

5). తగిన రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్న మొత్తం కంటే తక్కువ లేదా రూ. కంటే తక్కువ ఉన్న వ్యక్తులు. 5 లక్షలు సుప్రీంకోర్టులో ఉంటే, అది సుప్రీంకోర్టులో కాకుండా మరే ఇతర కోర్టు ముందు ఉంటే,

మనుషులు లేదా మాదక ద్రవ్యాల అక్రమ రవాణా బాధితులు.

సమాజంలోని పేద మరియు బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించడానికి క్రింది అధికారాలు/సంస్థలు స్థాపించబడ్డాయి

దేశంలో ఉన్న మొత్తం లీగల్ సెల్ కమిటీలు వివరాలు

జాతీయ స్థాయిలి: నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ

సుప్రీంకోర్టు స్థాయిలి: సుప్రీం కోర్ట్ లీగల్ సర్వీసెస్ కమిటీ

హైకోర్టు స్థాయిలి: 39 హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీలు

రాష్ట్ర స్థాయిలి: 37 రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీలు

జిల్లా స్థాయిలి: 673 జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీలు

తాలూకా స్థాయిలి: 2465 తాలూక్ లీగల్ సర్వీసెస్ కమిటీలు కలవు




గ్రాంట్-ఇన్-ఎయిడ్ మరియు ఇతర లాజిస్టికల్ సపోర్టు రూపంలో న్యాయ సేవల అధికారులు/సంస్థలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అన్ని మద్దతులను అందిస్తుంది. ఈ లీగల్ సెల్ ప్రతి కోర్టు ప్రాంగణంలో ఉండే లీగల్ సెల్ ద్వారా ఎప్పుడైనా సరే, సంవత్సరంలో ఏ రోజు అయిన సరే వారిని సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొంది సమస్య పరిష్కారం చేసుకోవచ్చు.

# ఘనంగా ఎల్ కె అద్వానీ పుట్టిన రోజు వేడుకలు

## బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



అలంపూర్ నవంబర్ 8 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో ఎల్ కే. అద్వాణి జన్మదినోత్సవ సందర్భంగా బీజేపీ పట్టణం ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు అయిజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి అధ్యక్షుడు ఎస్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ భారతదేశ రాజకీయల్లో లోహ పురుషుడు గా ప్రసిద్ధి గాంచిన లాల్ కృష్ణ ఆద్వాణీ 1927జూన్ 8న సింధ్ ప్రాంతంలోని కరాచి పట్టణంలో సంపన్న వ్యాపార కుటుంబంలో జన్మించారు. 15 సం. వయస్సులోనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్.)లో ప్రవేశించారు. దేశ విభజన సమయంలో భారత దేశానికి వలస వచ్చి తరువాత దేశ రాజకీయాలకే అంకితమయ్యారని తెలిపారు. భారతీయ జనసంఘ్ పార్టీలో చేరి అనతి కాలంలోనే ముఖ్య పదవులు పొందినాడు. 1967లో ఢిల్లీ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షుడైనాడు. 1977లో మురార్జీ దేశాయ్ ప్రభుత్వంలో మంత్రిపదవి పొందినాడు. 1980లో భారతీయ జనతా పార్టీ ఏర్పడిన తరువాత దేశ రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించే అవకాశం లభించింది. అటల్ బిహారి వాజపేయి నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంలో కీలకమైన హొంశాఖ పదవిని నిర్వహించాడు. 2009 ఎన్నికలకు ముందే భారతీయ జనతా పార్టీ ప్రధాని అభ్యర్థిగా ప్రకటింబడ్డాడు. ప్రస్తుతం 15వ లోక్‌సభ ఎన్నికలలో గుజరాత్ లోని గాంధీనగర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించాడు. ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న 2024 ఫిబ్రవరి 3న ప్రకటించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి శివారెడ్డి, ప్రదీప్ స్వామి, లక్మన్న గౌడ్, భీమన్న, ఆచారి తదితరులు పాల్గోన్నారు.

# ఎయిడ్స్ వ్యాప్తి చెందకుండా అందరూ బాధ్యత వహించాలి

## ఐ సి టి సి కౌన్సిలర్ గాదె రమేష్



జయశంకర్ భూపాలపల్లి నవంబర్08(వుదయం ప్రతినిధి) ఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అలాగే బాధ్యత గా ఉండాలని మహాదేవపూర్ సమీకృత సలహా పరీక్ష కేంద్రం (ఐ సి టి సి) కౌన్సిలర్ గాదె రమేష్ అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాళేశ్వరం పి హెచ్ సి వైద్యాధికారిని డాక్టర్ సుస్మిత అధ్యక్షతనఆశ డే సందర్భంగా ఏఎన్ఎం లకు, ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చాప కింద నీరు లాగా ఎయిడ్స్ వ్యాపిస్తుందన్న విషయాన్ని గ్రహించి, ఆ వ్యాధి రాకుండా ముందస్తు జాగ్రత్తలను పాటించాలని ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్ సూచించారు. రిస్క్ పాపులేషన్ సమూహాలైన ట్రక్ డ్రైవర్లు కాళేశ్వరం ప్రాంతానికి ఇతర పట్టణాల నుంచి ఇసుక క్వారీల వద్దకు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ ప్రబలే ప్రమాదం ఉందని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల గ్రామాల్లో సాధారణ ప్రజానీకం తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రతి గర్భిణీ స్త్రీ రక్త పరీక్షలను చేయించుకోవాలని అన్నారు. టీబి , సుఖరోగాలు ఇతర అవకాశవాద రోగాలు కలిగిన వ్యక్తులు హెచ్ఐవి బారిన పడే పరిస్థితులు అధికంగా ఉన్న తరుణంలో, ముందస్తుగా రక్త పరీక్షలు చేయించుకోవాలని, అలాగే తగిన జాగ్రత్తలను పాటించాలని సూచించారు. హెచ్ఐవి పాజిటివ్ బాధిత వ్యక్తులను సమాజంలో అందరి మాదిరిగానే వారిని ఆదరించాలని కోరారు. హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తుల కుటుంబ సభ్యులు రక్త పరీక్షలను చేయించుకోవాలని కోరారు. హెచ్ఐవి పాజిటివ్ వ్యక్తులు ఏ ఆర్ టి మందులను క్రమం తప్పకుండా వాడుకోవాలని సూచించారు. అనుమానాలు సందేహాల నివృత్తికి 1097 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి కూడా సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో కాళేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత, ఎంఎల్ హెచ్ పి డాక్టర్ రమ్య, పి హెచ్ ఎన్ సూపర్వైజర్ నీరజ, హెల్త్ అసిస్టెంట్ ఆడప రాజా రమణయ్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షించాలి

## సీఐటీయు డిమాండ్



గద్వాల నవంబర్ 8 (వుదయం ప్రతినిధి) ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధించడమే కాకుండా ఆమె తండ్రి మృతికి కారణమైన వినోద్ కుమార్ అనే యువకుడిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం మృతి చెందిన హమాలీ కార్మికుడు పరశురాం మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి హమాలీ సంఘం తరపున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల పట్టణంలోని గజ్జలమ్మ విధికి చెందిన మైనర్ బాలికను ప్రేమ పేరుతో వినోద్ కుమార్ వేధించేవారని అన్నారు. బాలిక ఇంటికి వచ్చి అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా కుటుంబ సభ్యులను సైతం బెదిరించారని అన్నారు. గతంలో కూడా యువకుడు మైనర్ బాలిక పై వేధింపులకు పాల్పడితే పెద్ద మనుషుల సమక్షంలో పిలిపించి మాట్లాడిన ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. యువకుడు ఏకంగా బాలిక ఇంటికి వచ్చి భౌతిక దాడికి ప్రయత్నించడం వల్ల అవమాన భారాన్ని తట్టుకోలేక మైనర్ బాలిక తండ్రి రైలు పట్టాలపై పడుకుని ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. మైనర్ బాలిక తండ్రి మరణానికి కారణమైన వినోద్ కుమార్ అనే యువకుడిని చట్ట ప్రకారం శిక్షించాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇంటితో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి రంగన్న, కార్మికులు ఆంజనేయులు, రఘు, గజేంద్ర, నరసింహ, బాలరాజు, భీమన్న, తదితరులు పాల్గొన్నారు.

# కోట గుళ్ళ లో నిర్వహించే కార్తీక దీపోత్సవానికి నూనె వితరణ

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 08(వుదయం ప్రతినిధి) కోట గుళ్ళ లో నిర్వహించే కార్తీక దీపోత్సవానికి పలువురు భక్తులు శుక్రవారం ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి నూనె క్యాన్ లను వితరణ చేశారు కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా ఈనెల 15న కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా కోట గుళ్ళ లో నిర్వహించే దీపోత్సవానికి వరంగల్ కు చెందిన పుల్లూరి శ్రవణ్ కుమార్ సరిత దంపతులు నూనె క్యాన్ తో పాటు దాన బస్తాలను, గణపురం మండల కేంద్రానికి చెందిన బోనాల ఉమాదేవి రాజమౌళి దంపతులు, హనుమకొండ గోపాల్ పూర్ కు చెందిన వంగళ సుప్రజా, శ్రావణ్ కుమార్, కమలాపూర్ మండలం మర్రిపల్లి గ్రామానికి చెందిన చందుపట్ల రజిత సర్వోత్తమ్ రెడ్డి, వరంగల్ మట్టేవాడకు చెందిన కావ్య శ్రీనివాస్ చారి, మన్యం మంగమ్మ , త్రిపాటి దంపతులు, వరంగల్ కు చెందిన నిరు మల్ల సునీత ఆంజనేయులు దంపతులు నూనె క్యాన్లను అందజేశారు. దీపోత్సవానికి నూనెను అందజేసిన దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు

అనంతగిరి (వుదయం నవంబర్ 08) అనంతగిరి లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వంగవీటి శ్రీనివాసరావు మాట్లాడుతూ వాయిల సింగారం గ్రామంలో జడ్పీ హెచ్ఎస్ స్కూల్ కి 2014- 15 ఆర్థిక సంవత్సరంలో "%= వీ ా ూ%" %ఎష్ట్రవవఎ% రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్ క్రింద స్కూల్ బిల్డింగు నిర్మాణం కొరకు 34 లక్షల 98 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అట్టి మంజూరు లో భాగంగా టెండర్ ద్వారా కాంట్రాక్టుకి అగ్రిమెంట్ చేయడం జరిగింది కానీ కాంట్రాక్టర్ బిల్డింగ్ ని మధ్యలోనే వదిలేయటం జరిగింది మంజూరైన డబ్బులు నుండి పది లక్షల 17 వేలు 115/ రూపాయలు డ్రా చేసినారు 2016లో, అప్పటినుండి అట్టి బిల్డింగ్ నిర్మాణము ఆగిపోయినది మరల ఈరోజు వరకు జిల్లా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరి వలన ఈరోజు వరకు యిట్టి బిల్డింగు



నిర్మాణం గురించి పట్టించుకోకపోవడం మరియు నిర్లక్ష్యమైన వ్యవహారం వలన ఇందుకొరకు మంజూరైన డబ్బులు ఎక్కడికి తరలించిన విషయము పట్టించుకోకపోవడం ఈ విధంగా ఎనిమిది సంవత్సరాల నుండి ఈ బిల్డింగ్ అసంపూర్తిగా ఉన్న విషయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారిని అడగగా నిర్లక్ష్య వైఖరితో బాధ్యత లేని విషయంగా సమాదానం ఇచ్చాడు, కావున స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికైనా మా గ్రామ విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఈ యొక్క స్కూలు బిల్డింగ్ గురించి వాకబు చేసి అసంపూర్తి ఉన్న బిల్డింగును పూర్తి చేసే విధంగా చేయాలని డిమాండ్ చేస్తున్నాను, ఇట్టి విషయములో జిల్లా విద్యాశాఖ అధికారి యొక్క నిర్లక్ష్య వైఖరిని కూడా తీవ్రంగా ఖండిస్తూ 8 సంవత్సరాల నుండి అసంపూర్తి ఉన్న స్కూలు బిల్డింగు గురించి పట్టించుకోకపోవడం అతని యొక్క నిర్లక్ష్యం పూర్తిగా కనబడుతుంది ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ గారు స్పందించి ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను

# ప్రభుత్వం చేపట్టిన కుల గణన కార్యక్రమం చారిత్రాత్మకం

## కులగణనతో బీసీలకు సంపూర్ణ సామాజిక న్యాయం

## కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి

అలంపూర్ నవంబర్ 8 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమం దేశంలోనే చారిత్రాత్మకమని రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్షావలి ఆచారి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి చారి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న రాష్ట్రంలో బీసీల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ ఏనాడు ఏ ప్రభుత్వాలు బి.సి ల గణాంకాలు చేయకుండా వీరి వెనుకబాటు తనానికి కారకులయ్యారని గ్రహించిన ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో ఈనాడు రాష్ట్రంలో కుల గణనా కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రారంభించారని అన్నారు. అంతేగాక రాష్ట్రంలో చెట్టుకు, గుట్టకు, లెక్కలు ఉన్నాయి, కానీ బిసి గణాంకాలకు లెక్కలు లేవని ఈ కారణం చేత బీసీలు సామాజికంగా, విద్యాపరంగా ,ఆర్థిక పరంగా వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కుల గణాంకాల ఆధారంగా బి. సి లకు చట్టపరమైన రిజర్వేషన్ను ఇవ్వాల్సిన ప్రభుత్వాలు అనేక ఏళ్లుగా బీసీలను వెనకబాటు తనానికి గురి చేశారన్న విషయాన్ని గ్రహించిన రాహుల్ గాంధీ నేడు ఆయన ఆలోచనతో కుల గణన



ఆధారంగా బీసీ సామాజిక వర్గానికి సంపూర్ణ న్యాయం చేకూరుతుందని తెలిపారు. ఈ గణాంకాలకు వచ్చిన అధికారులతో ప్రజలు మమేకమై పూర్తిస్థాయిలో సహకరించి బీసీల సామాజిక న్యాయానికి రాష్ట్ర ప్రజల అభివృద్ధికి దోహదపడాలని ఈ సమావేశంలో అన్నారు. ఇదే కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అయిజ టౌన్ ప్రెసిడెంట్ మాస్టర్ మధు కుమార్ మాట్లాడుతూ బీసీల వాటా గురించి గానీ, ఉపాధి వాటా గురించి గానీ, విద్య వ్యవస్థ గురించి గాని ఇక్కడ నిగ్గు తేలుతుందని అన్నారు. అందుకోసమే కులగణన సర్వే జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ అధికారులు ప్రజల ఇంటి దగ్గరికి వచ్చి మీ యొక్క డేటా గురించి వివరాలు తీసుకుంటారు. ఈ యొక్క సర్వే కార్యక్రమంలో సైబర్ నేరగాళ్లు మీ యొక్క మొబైల్ కి లింకు పంపించి దాన్ని ఓపెన్ చేసే ఓటీపీ వస్తుందని ఆ ఓటిపి చెప్పమని అడుగుతారు. అలాంటి ఏదైనా బ్యాంకు లింకులు వస్తే ఓపెన్ చేయకుండా ఉండాలని ప్రజలకు వివరించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయిజ పట్టణ అధ్యక్షులు సి. మధు కుమార్, పట్టణ కౌన్సిలర్లు రానెమ్మ, దేవరాజు, సులోచనమ్మ, రైతు సంఘం నాయకులు మేకల నాగిరెడ్డి, తెలుగు గోవిందు, కాంగ్రెస్ పార్టీముఖ్య నాయకులు ఆర్. శ్రీధర్, మద్దిలేటి, సాంబశివుడు, మండల నాయకులు పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లిరమేష్..



ఎల్కతుర్తి నవంబర్ 8(వుదయం ప్రతి నిది) హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలోని పెండ్యాల మల్లయ్య మరణించగా వారి కుమారుడు పెండ్యాల సాంబయ్య ను జిలుగుల గ్రామంలోని రావుల పుష్ప మరణించగా వారి భర్త అయిన రవీందర్ పరామర్శించిన పొన్నం యువసేన వ్యవస్థాపకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్. అనంతరం మరణించినటువంటి పెండ్యాల మల్లయ్య రావుల పుష్ప పార్థివ దేహాలపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ చెందిన పెండ్యాల మల్లయ్య రావుల పుష్పాల ఆత్మలకు శాంతి చేకూరాలని వారి కుటుంబాలకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బాలల హక్కుల పరిరక్షణకై సంతకాల సేకరణ

## జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్

గద్వాల నవంబర్ 8 (వుదయం ప్రతినిధి) బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయం లో బాలల హక్కుల పరిరక్షణకై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొదటగా జిల్లా కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సంతకం చేసి బాలలకు చదువుకునేందుకు స్వేచ్ఛాయుతమైన వాతావరణం కల్పించడం సామాజిక బాధ్యత అని అన్నారు. అదేవిధంగా



బాలల హక్కుల పరిరక్షణ కోసం సమాజంలో ఉండే ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జెడ్పీ సీఈవో కాంతమ్మ, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, సిడ్యాబ్లూసి మెంబెర్ జయభారతి, లేబర్ ఆఫీసర్ మహేష్, బీసీ ఎస్సీ వెల్ఫేర్ అధికారులు రమేష్ బాబు, సరోజ, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రియాంక, స్పోర్ట్ ఆఫీసర్ ఆనంద్, డీసీపీఓ నరసింహ, సీడీపీఓలు హేమలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల గురుకులంలో ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు

- ప్రజల మనిషి సిఎం రేవంత్ రెడ్డి
విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- డైట్ మరియు కాస్మొటిక్ చార్జీలు పెంచటం హర్షణీయం
సీఎం రేవంత్ రెడ్డి ప్రతి నిత్యం ప్రజా శ్రేయస్సుకై పనిచేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారు
బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి నవంబర్ 08(వుదయం ప్రతినిధి):సిఎం రేవంత్ రెడ్డి ప్రజల మనిషి అని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాచాల యుగంధర్ అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని చిట్యాల బిసి గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కేక్ కట్ చేయించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రతి నిత్యం ప్రజా శ్రేయస్సుకై పనిచేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, వివిధ శాఖల ఆధ్వర్యంలోని హాస్టళ్లు, గురుకులాలు, ఇతర విద్యా సంస్థల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతి నెలా చెల్లించే డైట్, కాస్మొటిక్ చార్జీలు 40 శాతం పెంచడం హర్షణీయమన్నారు. విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గురువయ్య గౌడ్, పేరెంట్స్ కమిటి చైర్మన్ రాజు, బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, శివ శంకర్, మ్యాదరి రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్కేపి సి హెచ్ పి లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



రామకృష్ణాపూర్ / నవంబర్ 08(వుదయం ప్రతినిధి)ఆర్కేపి సిహెచ్ పి లో ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ మినిమం వేజెస్ చైర్మన్ జన ప్రసాద్ ఆదేశాల మేరకు మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య సూచనల తో తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కార్మికుల సమక్షంలో ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి సిహెచ్ పి ఫిట్ సెక్రటరీ శనిగారపు రామన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజూ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఎల్లవేళలా వారికి దేవుడు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ ఈ జన్మదిన వేడుక జరుపుకోవడం జరిగినది అని ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహంకాళి శ్రీనివాస్, ఏరియా సెక్రటరీ బత్తుల వేణు, చిలకల మధు, ఎస్.కె ముస్తఫా, రాపోలు శ్రీనివాస్,గోపతి శ్రీనివాస్ కాంపెల్లి తిరుపతి, కాంపెల్లి నరసయ్య, తుంగ కిరణ్, జాడి లలిత, ఐ ఎన్ టి యు సి నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడి నిర్మాణానికి పూజ చేసిన ముగ్గుపోసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి,నవంబర్ 8 (వుదయం ప్రతినిధి):మండలంలోని మైలారం గ్రామ ముదిరాజ్ కులస్తుల ఆరాధ్యదైవం పెద్దమ్మతల్లి గుడి నిర్మాణానికి మైలారం ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ గుడి ఆలయంలో సమావేశం ఏర్పరచుకొని గుడి నిర్మాణం ఏర్పాటు కోసం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డిని ఆశ్రయించాగా ఆయన వెంటనే స్పందించి పెద్దమ్మ గుడి నిర్మిస్తానని చెప్పి శుక్రవారం గుడి నిర్మాణానికి భూమి పూజ చేసి,ముగ్గు పోసి ప్రారంభించారు. పనిని ప్రారంభించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ముదిరాజ్ కులస్తులు,గ్రామస్తుల ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో లేతకుల మధుకర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,మహేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి రంగు కుమారస్వామి,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,బోయిని కుమార్,యాకయ్య,వెంకటయ్య,పరుపాటి రాజిరెడ్డి,కోలా అనిల్,వెంకటయ్య,గ్రామ భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పింగిళి మహిళా కళాశాల పీజీ రెండవ సెమిస్టర్ ఫలితాల విడుదల!

– ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి




హనుమకొండ, నవంబర్ 08(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ కళాశాల అటానమస్ 2023-24 విద్యా సంవత్సరం సెకండ్ సెమిస్టర్ పీజీ ఫలితాలను ఈరోజు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి విడుదల చేశారు. ఇటీవల సెప్టెంబర్ లో జరిగిన పీజీ సెకండ్ సెమిస్టర్ లో సబ్జెక్టు వారిగా ఫలితాలను విడుదల చేయడం జరిగింది. ఫలితాలను చూసుకోవడానికి కళాశాల వెబ్సైట్ గాని, కళాశాలలోని ఎగ్జామినేషన్ బ్రాంచ్ ని కానీ, సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఎంఏ ఇంగ్లీషులో 73%, హిస్టరీలో 67 శాతం, ఎంఏ తెలుగులో 95 శాతం, ఎంఎస్సీ బాటనీలో 90 శాతం, ఎంఎస్సీ మైక్రో బయాలజీ లో 88 శాతం, ఎం ఎస్ సి జువాలజీ లో 82 శాతం, ఓవరాల్ గా 150 మంది స్టూడెంట్స్కి 121 మంది స్టూడెంట్స్ ఉత్తీర్ణత కాగా మొత్తంగా 80.66 శాతం పాస్ కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ సుహాసిని, అడిషనల్ కంట్రోలర్లు డాక్టర్ కొలిపాక శ్రీనివాస్, డాక్టర్ పి. రాజిరెడ్డి, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లారం అరుణ వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంట క్షేత్రాన్ని సందర్శించిన శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ సౌమ్య




వర్ధన్నపేట నవంబర్ 8( వుదయం ప్రతినిధి):పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విద్యాలయం పరిధిలో కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు, వరంగల్ ఆధ్వర్యంలో అమలవుతున్న అధిక సాంద్రత పత్తి సాగు పైన చంద్రు తండా గ్రామం, వర్ధన్నపేట మండలంలో క్షేత్ర స్థాయి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం సేద్య విభాగం శాస్త్రవేత్త డా. సీహెచ్. సౌమ్య మాట్లాడుతూ అధిక సాంద్రతలో పత్తి సాగు చేయడం వలన కూలీల ఖర్చు మరియు పంట కాలం తగ్గుతుందని,ఎక్కువ దిగుబడి వస్తుందని,ఈ పద్ధతిలో పంట కాలం తక్కువగా ఉంటుందని కాబట్టి రైతులు పత్తి పంటను తీసి వేసి ఇతర పంటను వేసుకోవడం వలన ఇతర ఆదాయం పొందవచ్చునని దీని వలన రైతు ఆదాయం పెరుగుతుందని తెలిపారు, తర్వాత సస్యరక్షణ శాస్త్రవేత్త డా. రాజు మాట్లాడుతూ అధిక సాంద్రతలో పత్తి సాగు చేయడం వలన గులాబి రంగు పురుగు ఉధృతి నుండి పంటను కాపాడుకోవచ్చని, దీని నివారణకు రైతులు సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించాలని తెలిపారు. తర్వాత రైతులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రీయ సలహాలను మరియు సమాధానాలు అందించారు. రైతు మాలోత్ శంకర్ పత్తి క్షేత్రాన్ని అందరూ సందర్శించారు,ఈ పద్ధతిలో పత్తి సాగు చేయడం వలన అధికంగా దిగుబడి రానుందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాశి విత్తన సంస్థ టెరిటరీ మేనేజర్ రాజిరెడ్డి, సేల్స్ ఆఫీసర్ రాము,కె.వి.కె యంగ్ ప్రొఫెషనల్స్ హర్ష రెడ్డి, సాయి చంద్, సుశ్రుత్ మరియు ఇతర రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు, పాలు పంపిణీ చేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి



అలంపూర్ నవంబర్ 8 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో పాత బస్టాండు దగ్గర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అయిజ పట్టణంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, పాలను పంపిణీ చేసి రోగుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాత బస్టాండ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేకులు కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి. మధు కుమార్, సులోచనమ్మ,రైతు సంఘం నాయకులు మేకల నాగిరెడ్డి, ఆర్. శ్రీధర్, దేవేందర్, వర్మ, మండల పరిధిలోని కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు.

# ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



హనుమకొండ, నవంబర్ 08(వుదయం జిల్లా ప్రతినిధి) :కాకతీయ యూనివర్సిటీ వద్ద ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి బండి ఈశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రియతమ నాయకులు తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యులు, గడీల పాలన నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని గట్టెక్కించిన ఘనుడు, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మాజీ సారథి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నేడు కాకతీయ యూనివర్సిటీ ఎదుట రాష్ట్ర కార్యదర్శి బండి ఈశ్వర్ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# పద్మశాలీల కులదైవము శ్రీ భక్త మార్కండేయ గుడి నిర్మాణంలో ద్వారము యొక్క గడపకు ఘనంగా పూజలు నిర్వహించారు



యాదాద్రి భువనగిరి /నవంబర్08వుదయం పతినిధి :- మోత్కూరు మున్సిపల్ పట్టణంలో కార్యరూపం దాలుస్తున్న శ్రీ భక్త మార్కండేయ గుడి నిర్మాణం

మోత్కూర్ పద్మశాలి భక్తులు ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న పద్మశాలీల కులదైవము శ్రీ భక్త శివ మార్కండేయులు గుడి నిర్మాణము జరుగుచున్నది ఇది పద్మశాలీల అదృష్టము ఈ రోజున మార్కండేయని గుడి నిర్మాణంలో గుడి ద్వారము యొక్క గడపకు పద్మశాలి కుల బాంధవులు పూజలు ఘనంగా నిర్వహించడం జరిగినది మార్కండేయని కార్యక్రమానికి మోత్కూర్ మున్సిపల్ పద్మశాలీలు భక్తులందరూ పూజా కార్యక్రమం చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో మోత్కూరు మున్సిపల్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కూరపాటి రాములు

గౌరవాధ్యక్షులు ఎలగందుల సత్యనారాయణ కార్యదర్శి పసునూరి యాదయ్య సహాయ కార్యదర్శి జల్ది సత్యనారాయణ పసునూరి రమేష్ బిరుదు శ్రీను ముషం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# పనకబండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆద్వర్యంలో ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు



యాదాద్రి భువనగిరి /నవంబర్ 08వుదయం పతినిధి :- మోత్కూర్ మండలం పనకబండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని ధర్మయ్య,సీనియర్ నాయకులు బత్తిని మల్లయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కారుపోతుల ముత్యాలు, మాజీ సర్పంచ్ సుధగాని పాండు, మాజీ ఉప సర్పంచ్ ముక్కముల సొమేష్, బత్తిని గోపాల్,లోతుకుంట దేగయ్య,బత్తిని శేఖర్,బుషిపాక భూపాల్,బత్తిని తిరుమలేష్,కారుపోతుల చంద్రయ్య, ఒర్సు శ్రీను,సుధగాని రఘు,లోతుకుంట లచ్చయ్య, అచ్చు, లోతుకుంట గిరి, బత్తిని నరేష్,వల్లందసు వంశీ,వడ్డేపల్లి పరశురములు,వల్లందాసు జగన్,వడ్డేపల్లి జగన్, సలీమ్, వల్లందాసు పృద్వి,మామిడి కనకతార,తదితర రైతులు నాయకులు,మహిళలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొలంగూడ లో ముగిసిన దండారి ఉత్సవాలు



కాసిపేట నవంబర్ 8 (వుదయం విలేకరి): దేవాపూర్ గ్రామపంచాయతీ పరిధి పెద్దాపూర్ పావుల గూడ లో ఆదివాసుల దండారి ఉత్సవాలు దసరా పండుగకు మొదలై దీపావళి తర్వాత ముగిసాయి మొదటిసారి దండారి నిర్వహించిన గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు శుక్రవారం పెద్దాపూర్ పావులగూడ గ్రామంలో కోలం దండారి ఉత్సవాల సంబరాలు ముగింపు కార్యక్రమం నిర్వహించారు వారి సాంప్రదాయ పూజ నిర్వహించి దండరి ఉత్సవాలు ముగింపు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ టేకం మెంగు, ఆత్రం మారు ఆత్రం భీమ్రావు కడప మారుతి రావు ఆత్రం భీమ్రావు టేకం భగవంతరావు టేకం రాజు ఆత్రం మహేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

# సర్పంచుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలి : సట్టు తిరుమలేష్ .



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 8 వుదయం ప్రతినిధి : రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డిని శుక్రవారం ఉదయం పోలీసులు అరెస్టు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛ సంఘటనలు జరగకుండా ముందస్తుగా రాజపేట ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలిసిన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నాయకులు, రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు పోలీస్ స్టేషన్ కు వెళ్లి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ రాజపేట మండల శాఖ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ సర్పంచుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోగా ప్రజలతో ఎన్నుకోబడిన, ప్రజా సేవ చేసి అభివృద్ధి పనులు చేసి అప్పుల పాలైన సర్పంచులను అవమానపరిచే విధంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. సర్పంచులకు రావలసిన అభివృద్ధి పనుల బకాయి బిల్లులను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాలని తిరుమలేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జస్వంత్, బూర్గు నర్సిరెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, కనకయ్య, నాగిర్తి గోపి తదితరులున్నారు.

# నేడు,రేపు ఓటర్ల నమోదు కార్యక్రమం : తహసిల్దార్



యాదాద్రి భువనగిరి/రాజపేట, నవంబర్ 8 వుదయం ప్రతినిధి : ఈనెల 9, 10వ తేదీలలో రెండు రోజులు ఓటర్ల ప్రత్యేక నమోదు కార్యక్రమం బి ఎల్ వోలు చేపట్టాలని తహసిల్దార్ దామోదర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

ఈ రెండు రోజులు ఉదయం 9-00గంటల నుండి సాయంత్రం 5-00 గంటల వరకు పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల జాబితా,ఫారం నెం.6,7,8 దరఖాస్తు ఫారములతో బి ఎల్ వోలు ఉండాలని, ఇట్టి విషయములు ఓటర్ల కు తెలియుటకు సాయంత్రం బహుళ ప్రచారం కొరకు పంచాయితీ కార్యదర్శి ద్వారా గ్రామంలో( దండోరా) చాటింపు చేయించారు.

ఉదయం పోలింగ్ కేంద్రంనకు గ్రామస్తులు హాజరు కాగానే ఓటర్ల జాబితా చదివి వినిపించాలని, అట్టి జాబితాలో 18 సం"లు నిండి ఓటుకు హక్కు లేని యువతీ యువకులను గుర్తించి ,మరణించిన వారిని ,శాశ్వతంగా వలస వెళ్లిన వారిని,పేరు, ఇంటి పేరు లో గాని పొరపాటులను గుర్తించాలి,వీరందరికి ఆయా ఫారం నెం 6,7,8,లలో దరఖాస్తు చేసుకోమని కోరాలని, ఈ కార్యక్రమం రిజిస్టర్ లో వ్రాసి హాజరైన గ్రామస్తులతో సంతకాలు తీసుకోవాలన్నారు.

అందరు విధిగా రెండు రోజులు పోలింగ్ కేంద్రాలలో బిఎల్వోలు తప్పకుండా ఉండాలని, గ్రామపంచాయతీ కార్యాలయంలో కూర్చోరాదన్నారు. కొత్తగా వచ్చిన కలెక్టర్,అడిషనల్ కలెక్టర్, ఆర్. డి. ఓ లు కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసి నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకొనున్నట్లు తహసిల్దార్ చెప్పారు. బ్యానర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



కాసిపేట నవంబర్ 8 (వుదయం విలేకరి): మండలంలోని దేవాపూర్ గ్రామపంచాయతీ పరిధి పెద్దగూడ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ప్రజా సైన్యం దేవాపూర్ యూత్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని ప్రజా సైన్యం దేవాపూర్ యూత్ వారు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు బాగా చదువుకొని అందరి మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరేష్ కుమార్ ఆత్రం మహేష్ బొజ్జి రావు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



కాసిపేట నవంబర్ 8 (వుదయం విలేకరి): కాసిపేట మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ సూచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడీల పాలన అంతమొందించి రాష్ట్రానికి విముక్తి కలిగించిన నల్లమల సింహం.యువతకు రైతులకు సమస్త తెలంగాణ ప్రజలు కు నేను ఉన్నాను అని కాంగ్రెస్ జెండా పట్టి కాంగ్రెస్ పార్టీ నీ అధికారం లోకి తెచ్చిన విక్రమార్కుడు రేవంత్ రెడ్డి అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# దూది వెంకటపురం అంగన్వాడీ కేంద్రం

## -2లో సామూహిక అక్షరాభ్యాసం.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 9 వుదయం ప్రతినిధి: రాజాపేట మండలం దూది వెంకటాపురం అంగన్వాడీ కేంద్రం - 2 లో శుక్రవారం పిల్లలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడి కేంద్రం టీచర్ వసంత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు స్వరూప, అంగన్వాడి టీచర్ సుజాత, వసంత, ఆశ వర్కర్స్, తల్లులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్ విద్యార్థుల ను పరామర్శించిన మండల ఆదివాసి తుడుం దెబ్బ నాయకులు



కాసిపేట నవంబర్ 8 (వుదయం విలేకరి): జిల్లా కేంద్రంలోని సాయి కుంట ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు) లో ఫుడ్ పాయిజన్ అయినా విద్యార్థినులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న కాసిపేట మండల ఆదివాసి తుడుందెబ్బ నాయకులు వారితో మాట్లాడి విద్యార్థులు ధైర్యం గా ఉండాలి అని ఏ సమస్య వచ్చినా తమ అండగా ఉంటామని ధైర్యాన్నిచ్చారు .ఈ కార్యక్రమం లో వెడ్మా కిషన్ ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఆడ జంగు తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి, ఆత్రం జంగు గౌరవ అధ్యక్షులు కాసిపేట మండల తుడం దెబ్బ, సోయం సూరు సలహాదారు రాయి సిడం సీతారాం ఆదివాసి నాయకులు పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



యాదాద్రి భువనగిరి / నవంబర్ వుదయం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి పర్యటన సందర్భంగా అడ్డుకోడానికి వెళ్తున్న తాజా మాజీ సర్పంచ్లను ఫోరం అధ్యక్షులు మెడబోయిన గణేష్, మండల ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బట్కిర్ బీరప్ప, జిల్లా కోశాధికారి పూదూరి నవీన్ గౌడ్ ల ను ముందస్తు అరెస్ట్ చేసిన బొమ్మలరామరం ఎస్ఐ నాగభూషణ్.

# కైలాసపురంలో 10న, ఆర్యవైశ్యుల కార్తీక వనభోజనాలు.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 8 (వుదయం ప్రతినిధి) : రాజపేట మండలంలోని ఆర్యవైశ్యులు ఈనెల 10వ, తేదీన కాచారం కైలాసపురంలోని శ్రీ వాసవి అమ్మవారి ఆలయం వద్ద కార్తీక వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు ఐవీఎఫ్ రాష్ట్ర ఆధ్యాత్మిక కమిటీ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి తెలిపారు. శుక్రవారం రాజాపేట మండలం రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ధి లింగం, మండల శాఖ అధ్యక్షులు ఉప్పల రమేష్ లకు ప్రత్యేక పూజలు చేసిన శాలువానులతో సత్కరించి ఆహ్వానించిన సందర్భంగా వివరాలు చెప్పారు. ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఆయన ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి ఐవీఎఫ్ వాణిజ్య సెల్ జిల్లా అధ్యక్షులు కుకటపు చంద్రశేఖర్, వాసవి క్లబ్ అధ్యక్షులు ఆకుల రమేష్, ఐవిఎఫ్ రాష్ట్ర నాయకులు పోల శ్రీనివాస్ ల సహకారంతో కార్తీక మాస వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాలు నిరంతరం చేస్తూ భక్తి భావం పెంపొందించడమే కాకుండా, ఆర్యవైశ్యుల ఐక్యతకు, కుటుంబాల సంక్షేమం కోసం అంజయ్య స్వామి చేస్తున్న ఎనలేని కృషి ఆదర్శనీయమని ఉప్పల రమేష్, సిద్ధి లింగం లు కొనియాడుతూ అంజయ్య స్వామిని సత్కరించారు.

# దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయాలకు పూజా సామాగ్రి పంపిణీ.



యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 8 వుదయం ప్రతినిధి : పూజకు నోచుకోని అన్ని ఆలయాలలో పూర్వ వైభవం కోసం కృషి చేసే కార్యక్రమంలో భాగంగా పూజా సామాగ్రిని అందజేస్తున్నట్లు దానధర్మ ట్రస్ట్ సభ్యులు చెప్పారు. శుక్రవారం రాజాపేట మండలం నమిల గ్రామంలో దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూజకు నోచుకొని అతి పురాతన మహిమాన్విత ఆలయాలకు పూజా సామాగ్రి అందించే కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా వారు మాట్లాడారు. కార్తీక మాసం సందర్భంగా ధూప దీప నైవేద్యం కోసం మాతమ్మ, నల్ల పోచమ్మ, దుర్గమ్మ కట్ట, మైసమ్మ, పెద్దమ్మ,గడి మైసమ్మ, హనుమాన్, కంఠమహేశ్వర ఆలయాలకు పూజా సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకల రమేష్, పోచంగల్ల అశోక్, ఇంద్రపాల రవి, పోచంగల్ల బాబు, మార్కశివ, భాషమైన సంపత్, డొంకన సంపత్, వరిమడ్ల రాజు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 08(వుదయం ప్రతినిధి): ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా 01.01.2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరు నమోదు చేసుకోవడానికి శని, ఆదివారాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపుల్లో నూతన ఓటరు నమోదుకు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు సరి చేయుట మరియు మరణించిన వ్యక్తుల వివరాలు తొలగించడంతో పాటు ఈ ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి నివాసాన్ని మారిన ప్రతి ఓటరు జాబితాలో మార్పుకు దరఖాస్తు చేసుకోవడానికి 9వ తేదీ శనివారం, 10వ తేదీ ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం స్పెషల్ క్యాంపెన్ డేస్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. అవకాశాన్ని ఓటర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూతు స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు



రాయపర్తి నవంబర్ 8 (వుదయంప్రతినిధి): దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోనిమహబూబ్ నగర్ గ్రామంలో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బ్లాక్ అధ్యక్షులు హామ్యా నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి తో కలిసి సిరికొండ కృష్ణారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి దృష్టికి తీసుకురావాలనీ తెలిపారు,రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, దళారులను నమ్మి మోసపోదని హితువు పలికారు,వాతావరణంలో వస్తున్న మార్పుల దృష్ట్యా, అధికారులు త్వరగా ధాన్యా కొనుగోలను పూర్తి చేయాలని సూచించారు, రైతులకు ధాన్య కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాచార్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఏసీ రేడ్డి శ్రీనివాస్ రేడ్డి,భూక్యా సమ్మయ్య, ఉ ల్లెంగుల నర్సయ్య,ఇల్లందుల భగవాన్, మా%శీ%ధటి సుదర్శన్ రెడ్డి, గారే బిక్షపతి , ఉబ్బని నవీన్,పీరాని ప్రవీణ్, నరేందర్ నాయక్,యాకుబ్, రామ , పంచాయతీ కార్యదర్శి పవన్ సాగర్ ఐకెపి నిర్వాహకులు,స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధుల మంజూరు...

## -ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి): కోరుట్ల మండల చిన్న మెట్పల్లి గ్రామంలో మత్తడి నిర్మాణం కోసం 41.40 లక్షల నిధులు మంజూరు అలాగే కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో కొండచెరువు మత్తడి నిర్మాణానికి 20.10 లక్షల నిధుల మంజూరు కాబడ్డవని తెలిపారు ఇట్టి విషయాన్ని కోరుట్ల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈఎంసి దృష్టికి పలుమార్లు తీసుకోవడం ద్వారా నిధులు మంజూరైనట్లు తెలిపారు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంధ్య కోరికను మన్నించి ఇట్టి మత్తడిల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన ఈఎన్సీ కి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మత్తడుల నిర్మాణం త్వరలోనే జరగనుందన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కార్పొరేటర్ మామిళ్ల రాజు



హనుమకొండ, నవంబర్ 08(వుదయం జిల్లా ప్రతినిధి) :
సీఎం జన్మదిన సందర్భంగా న్యూ శ్యాంపేటలో 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలు జరపడం జరిగిందిఈ కార్యక్రమంలో వేల్పుల మోహన్ రావు రాజా రాజేశ్వరి ఆటో యూనియన్ అధ్యక్షులు వేల్పుల సాంబమూర్తి కనుకుంట్ల కృష్ణ నాగన బోయిన బాబురావు గన్నారా ప్రసాద్ పిండి రాజు
యాదవ సంఘం అధ్యక్షులు యాదవ సంఘం అధ్యక్షులు పిండి రాజు సీతంపేట యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్టం జరగకుండ హార్వెస్టర్లు వరి కోత పై అవగాహన కలిగి ఉండాలి

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ వెస్ట్, నవంబర్ 08(వుదయం విలేకరి) : వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరికోత యంత్రం యజమానులతో (హార్వెస్టర్ల తో) జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన పంట పూర్తిగా వరి నారుమల్లు ఎండిపోయాక మాత్రమే వరి కోతలు చేపట్టాలని హార్వెస్టర్లకు సూచించారు. మండల స్థాయి వ్యవసాయ శాఖ అధికారూలచే మండలాల వారీగా రైతు వేదికలలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి రైతులు పండించిన వరి పంట కోతకు ఎప్పుడు వస్తాయి అని విషయం పై క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారులు నిర్ధారించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ ను ఆదేశించారు. రైతుకు లాభం వచ్చేలా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం తో పాటు రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో డీసీపీ రవీందర్, అదనపు కలెక్టర్ ఇంచార్జీ మరియు డిఆర్వో విజయలక్ష్మీ, ఆర్టీవో జి.లక్ష్మి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డిసి ఎస్ ఓ కిష్టయ్య,డియంవో సురేఖ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజున విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణి



కుకునూర్ పల్లి నవంబర్ 08/వుదయం: ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మంగోల్ గ్రామంలో PACS డైరక్టర్ సహకారంతో విద్యార్థులకు యూనిఫాం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమములో కుకునూరుపల్లి మండల అద్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ కె వీరేశం (మంగోల్ ) యూత్ ప్రెసిడెంట్ వెంకటేశం రవీందర్ రవి బాపు రెడ్డి పెంటగౌడ్ ఇంల కనకయ్య అంజీ లక్ష్మణ్ ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ఫ్రైడే గ్రామ సభలు



శంకరపట్నం ,నవంబర్08(వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని తాడికల్ ,లింగాపూర్ గ్రామాలలో ఐసిడిఎస్ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభలు శుక్రవారం జరిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ నాగార్జున హాజరై ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు సీజన్లో దొరికే కూరగాయలు పండ్లని తినాలని మహిళల్లో రక్తహీనత తగ్గించుకోవాలని డ్రగ్ అడిక్షన్ పిల్లలని గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత శుభ్రత పాటించాలని గర్భిణీ స్త్రీలు డాక్టర్లు అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తల సలహాలు పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారాలను సరిపడా చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు ప్రతి మంగళవారం ఆరోగ్య కేంద్రంలో మహిళలకు అన్ని రకాల టెస్టులు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మహిళలు ఉపయోగించుకోవాలని డాక్టర్ శ్రావణ్ సూచించారు లింగాపూర్ గ్రామంలో అన్నప్రసానం అక్షరాభ్యాసం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ గ్రామ స్పెషల్ ఆఫీసర్ పి ఆర్ ఏ ఈ బోరగాల మొగిలయ్య డాక్టర్ మనోచిత్ర ఐసిడిఎస్ సూపర్వైజర్లు స్రవంతి కవిత కార్యదర్శి అజయ్ అంగన్వాడీ టీచర్లు శిరీష కవిత తదితరులు పాల్గొన్నారు

# సర్వేకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



ఖానాపూర్,నవంబర్ 8(వుదయం విలేఖరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలంలో కుల గణన సమగ్ర సర్వేకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున పొనకల్ గ్రామపంచాయతీలో అధికారులు సమగ్ర సర్వేలో కుటుంబ సభ్యుల అన్ని వివరాలు తెలిపే 8 పేజీలు గల 56 రకాల ప్రశ్నలతో కూడిన పత్రాలను అందించారు. అలాగే అన్ని గ్రామాలలోని ఇంటింటి సర్వేకు సంబంధించి 165 మంది ఎనిమిరేటర్లు,12 మంది సూపర్వైజర్ లను నియమించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలకు సులువుగా అర్థమయ్యే భాషలోనే అన్ని రకాల ప్రశ్నలు ఉంటాయని వాటికి తడబడకుండా స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డిఆర్డిఏ పీడీ కిషన్,తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో శశికళ,ఆర్ఐ భానుచందర్,పంచాయతీ కార్యదర్శి రాహుల్,బిల్ కలెక్టర్ అనిల్ పాల్గొన్నారు.

# మైనార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించిన అయూబ్



వరంగల్ వెస్ట్, నవంబర్ 08(వుదయం విలేకరి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మానేస్తే ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినమును పురస్కరించుకొని వరంగల్ లో మైనార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సాజిద్ పిలుపుమేరకు మహమ్మద్ అయూబ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ముజాహిద్ సత్తార్ నసీరు అశోకు ఇమ్రాన్ యాకూబ్ పాషా ఆజం జబ్బార్ మహిళ అధ్యక్షురాలు స్వప్న లలిత ధనలక్ష్మి సమీనా జరీనా తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు..



(వుదయం ప్రతినిధి)కామారెడ్డి మద్నూర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడీ జన్మదినం రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు మద్నూర్ మాజి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సంగమేశ్వర్ మద్నూర్ మరియు దొంగ్లీ మండలం లోని ప్రభుత్వ పాఠశాలలో సీఎం చిత్ర పాఠాలను అందజేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు అదేవిదంగా పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి / మోటకొండూర్ : నవంబర్ వుదయం ప్రతినిధి : మండల కేంద్రంలోని అంబెడ్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, టౌన్ ప్రెసిడెంట్ ఆనంతుల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దొరల గడిల పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించిన రేవంత్ రెడ్డీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల శ్రేయస్సు కొరకు అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ అనతి కాలంలోనే ప్రజల ఆధారభిమనులు పొందిన మహోన్నత ఘనత తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీకి దక్కిందన్నారు. అనంతరం సీఎం చేపట్టిన మూసి ప్రక్షాళన పాదయాత్ర కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేనులు బయలుదేరాయి. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్ మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్ వార్డు సభ్యులు కంబోజు నాగరాజు
ఆటో యునియన్ నాయకులు దయాల పాండు జివీలికపల్లి రాములు రేగు నర్సింహా కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ నాయకులు గజారాజు సురేష్ కొరటి కంటి మహేష్ భూమండ్ల మహేష్. రేగు రమేష్ భూమాండ్ల బంగారి గడ్డం మహేష్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి స్వగ్రామంలో నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

## ముఖ్యమంత్రి సతీమణి గీతారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



కల్వకుర్తి నవంబర్ 8 (వుద యం ప్రతినిధి ) రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో మూడు కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మాణం చేపట్టిన దేవాలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా శివుడు, ఆంజనేయ స్వామి, కాశీ విశ్వేశ్వర, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించారు ఉత్సవాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి ఎ నుముల గీత రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉత్సవాలకు ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ , సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,, పర్వత్ రెడ్డి, రషీద్, కిష్టాలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు కల్మచర్ల రమేష్, శివ జగదీశ్వర్, చిగుళ్లపల్లి శ్రీధర్,, మిరియాల రాజయ్య, ఆంజనేయులు, మోసశేఖర్, ముత్యాలు, గంధ రవి తో పాటు పలువురు పాల్గొని గీతారెడ్డి, సీఎం సోదరులు జగదీశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి లను కలిసి తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు

# కుకునూర్ పల్లి పోలీస్ స్టేషన్ ను తనకి చేసిన ఏసీపీ పురుషోత్తం రెడ్డి



కొండపాక ,నవంబర్08(వుదయం ప్రతినిధి): శుక్రవారం రోజు ఉదయం పదిగంటలకు కుకునూర్ పల్లిపోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి . ఇందులో భాగంగా రోడ్డుపై జరుగుతున్న ప్రమాదాల నివారణ కొరకు రహదారి కూడళ్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్ ని ఏర్పాటుచేయాలని,తరచూప్రమాదాలు జరుగుతున్న స్థలంలో బారీ కేడ్స్ ఏర్పాటు చేసుకోవాలని దొంగతనాల నివారణకై గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సైబర్ నేరాలకు గురికాకుండా గ్రామాలలో సైబర్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని ఎస్సై శ్రీనివాస్, పోలీస్ సిబ్బందికి ఆదేశించారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మెదక్ ఎంపీ



నర్సాపూర్ నవంబర్ 8 (వుదయం ప్రతినిధి ) సంగారెడ్డి జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ హత్నూర మండలంలో ని పలు శుభకార్యాలలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీర్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లుట్ల గ్రామంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



నర్సాపూర్ నవంబర్ 8 (వుదయం ప్రతినిధి ) మెదక్ జిల్లా శివంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ . జడ్పీహెచ్ఎస్ పిల్లుట్ల హైస్కూల్ %ు% ప్రైమరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు అరటి పండ్లు బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రాఘవ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి కిష్టయ్య, ఎక్స్ ఎంపిటిసి మంగళపర్తి నాగయ్య, పిల్లి వెంకటయ్య, మంగళపర్తి బిక్షపతి,. మంగళపర్తి గోనయ్య,. మంగళపర్తి నాగయ్య మంగళపర్తి కిష్టయ్య గుర్రాల సాయిలు బబ్బురి మాణిక్యం. బబ్బురి రాములు . గుర్రాల మల్లేశం . గుర్రాల శివయ్య . సంద్ర లక్ష్మయ్య గారు సంద్ర సత్యనారాయణ పిల్లి అంజయ్య . మంగళపర్తి అంజయ్య అందే నర్సింలు బి జి ఆర్ యువసేన త దితరులు పాల్గొన్నారు.

# మూడో రోజుకు చేరిన సమగ్ర సర్వే



శంకర పట్నం ,నవంబర్08(వుదయం ప్రతినిధి): సామాజిక, ఆర్థిక, విద్య , ఉపాధి, రాజకీయ, కుల సర్వే, సమగ్రంగా ఇంటింటికి, కుటుంబ సర్వే బుధవారం నుంచి గురువారం వరకు సర్వే ప్రారంభమైంది దీనికి తాసిల్దార్, బత్తుల భాస్కర్, ఎంపీడీవో, గోల్కొండ కృష్ణ ప్రసాద్, లు పర్యవేక్షణ జరిపారు. సూపర్వైజర్లు ఎనిమినేటర్లు ఎన్టిపిసిలు చురుకుగా పనిచేస్తున్నారు. ఈరోజు జిల్లా కేంద్రానికి సర్వే వివరాలు పంపించారు. ఇంటి డోర్లకు సర్వే స్టిక్కర్లు అతికించారు. ఆధార్, ఆహార భద్రత, రేషన్ కార్డు, ధరణి తదితర, వివరాలు ప్రతి ఒక్కరు అందుబాటులో ఉంచుకోవాలని అధికారులు చెబుతున్నారు.

## 33 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతుల వల్ల శనివారం కరెంట్ సరఫరాలోఅంతరాయం

కొండపాక ,నవంబర్08(వుదయం ప్రతినిధి): కొండపాక సబ్ స్టేషన్ పరిధిలో కొండపాక, జప్తి నాచారం, రవీంద్ర నగర్, విశ్వ నాథ్ పల్లి, దమ్మక్క పల్లి, మర్పడగ సబ్ స్టేషన్ ల పరిధిలో సిరిసిన గండ్ల, మర్పడగ, గిరాయి పల్లి, నాగి రెడ్డి పల్లి ఖమ్మం పల్లి గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కొండపాక ఏఈ సత్యం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు సహకరించాలని కోరారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



బెల్లంపల్లి, నవంబర్08 (వుదయం ప్రతినిధి) తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం పోలీసులు, టాస్కోర్స్ సిబ్బంది కలిసి అక్రమంగా తరలిస్తున్న 3 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని ఐబీ తాండూర్ లో పట్టుకొనీ బోయపల్లి బోర్డు గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి పై ఆటోతోపాటు బియ్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. రేషన్ బియ్యం, గంజాయి, నిషేధిత మత్తు పదార్థల అక్రమ రవాణాపై ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభించిన్న

## మంత్రి దామోదర్ రాజనర్సింహ






అందోల్ , ,నవంబర్08(వుదయం ప్రతినిధి): రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని మాటూరు లో శుక్రవారం గోదావరి గంగ ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ చక్కర ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ....10 నెలల వ్యవధిలోనే ఈ ఫ్యాక్టరీని నిర్మించిన యాజమాన్యాన్ని ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చెరుకు రైతులకు మేలు జరిగేలా ఎస్సీఈఆర్టీ నిబంధనలను అమలు చేస్తున్నామన్నారు.చెరుకు రైతులు ఆందోళన చెందవద్దన్నారు.గత పదేళ్లలో జిల్లాలో ఏ ఒక్క షుగర్ ఫ్యాక్టరీని నిర్మించలేదన్నారు. రాష్ట్రంలో 12 షుగర్ ఫ్యాక్టరీలు ఉంటే అందులో 6 మాత్రమే పనిచేస్తున్నాయన్నారు. షుగర్ ఫ్యాక్టరీ లను దేశవ్యాప్తంగా నెలకొల్పి ఎంతో విజయవంతంగా నిర్వహిస్తున్న గోయల్ - బండారి కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.చక్కెర ఫ్యాక్టరీ నీ ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామన్నారు. 250 కోట్ల రూపాయలతో నిర్మించిన ఈ చక్కెర ఫ్యాక్టరీలో ప్రత్యక్షంగా 300 మందికి ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. ఇథనాల్ పరిశ్రమ తో పాటు పవర్ ప్లాంట్ నిర్మిస్తున్నారన్నారు. కొత్తగా ఏర్పాటుచేసిన ఈ పరిశ్రమ లో 4 లక్షల టన్నుల చెరుకు ప్రెస్సింగ్ చేసే సామర్థ్యం ఉందన్నారు.ఈ ప్రాంతం అభివృద్ధిలోకి వస్తుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఆందోల్ నియోజకవర్గం సుభిక్షంగా ఉండేలా తీర్చిదిద్దుతున్నామన్నారు.చెరుకు రైతులకు పూర్వ వైభవం సంతరించుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.రాయికోడ్, నారాయణఖేడ్, రేగోడు , మునిపల్లి, అల్లాదుర్గం , జహీరాబాద్, శంకరంపేట ప్రాంతాల చెరుకు రైతులకు శుభపరిణామం ఉన్నారు. ఈకార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, మధ్యప్రదేశ్ శాసనసభ్యులు మో%శీ%ట్ సోలంకి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు గొల్ల అంజయ్య, సంస్థ యాజమాన్యం గోయల్ - బండారి కుటుంబ సభ్యులు, రాయికోడ్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నరసింహులు, జిల్లాకు చెందిన ఏ ఎం సి మార్కెట్ చైర్మన్లు కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, చెరుకు రైతులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ మండలంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



నిజాంసాగర్, నవంబర్ 08(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం నాడు ఉమ్మడి నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిదులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యేలె మల్లికార్జున్, మహ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ పునర్నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న శ్రామికుడు, రాష్ట్ర అభివృద్ధి ప్రదాత రైతు బాంధవుడు, పేదల పెన్నిధి, ప్రజా నాయకుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని కొనియాడారు. మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు భారీగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మహమ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు సవాయి సింగ్, టీపీసీసీ డెలిగేట్ నాగభూషన్, మైనారిటీ అధ్యక్షులు ఖాలెక్, లాక్య నాయక్, జిల్లా ఉప అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు ఆకాష్, గంగ్గి రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, రఫీ, మైయిాన్ కిష్టయ్య, హన్మండ్లు, సాయగౌడ్, మోతిలాల్, గోపి, భూమా గౌడ్, మోహన్, మమ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మస్జిద్ ఇమాం మహ్ఫూజ్ ఆలం కు వీడ్కోలు



మెదక్, ( 2024 నవంబర్ 08 వుదయం ప్రతినిధి : నార్సింగి మండల కేంద్రంలోని జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా ఖురేషి ఆధ్వర్యంలో మస్జిద్ ఇమామ మహ్ఫూజ్ ఆలం కు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. గత తొమ్మిది సం. నుంచి జామియా మస్జిద్ లో ఇమాం గా తన సేవలను అందించి ఇతర చోట ఇమాం గా వెళుతుండడం తో మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అనంతరం జర్నలిస్టు, మస్జిద్ అకౌంటెంట్ సలీం షేక్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే పై అవగాహన కల్పించారు. సర్వే లో అవసరమయ్యే ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, పట్టా పాస్ పుస్తకం అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సర్వే లో అడిగే వివరాల ను నిస్సంకోచంగా ఉన్నవి ఉన్నట్టుగా వివరించాలని, భవిష్యత్తు లో సర్వే వల్ల కలిగే ఉపయోగాలు వివరించి, సర్వే పై ఉన్న అపోహలను, సందేహాలను తొలగించారు. చదువుకున్న యువకులు తమ చుట్టు పక్కల గల నిరక్షరాస్యులు, ముసలి వారికి సర్వే విషయం లో తోడ్పాటు అందించాలని, ఎన్యుమరేటర్ లకు తమ పూర్తి సహాయ సహకారాలు అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ ఉపాధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్, ప్రధాన కార్యదర్శి రబ్బానీ, కోశాధికారి యూసుఫ్, సభ్యులు బాఖర్ పాషా, సాదఖ్, గౌస్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నిజాంసాగర్, నవంబర్ 08(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఉమ్మడి నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు సీఎం జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి శుక్రవారం నాడు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రం అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న మహెూన్నత వ్యక్తి రేవంత్‌రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామావత్ గోపిసింగ్, పాండ్యానాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు.



ఖానాపురం నవంబర్ 8 వుదయం ప్రతినిధి.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ఇంటి వద్ద భారీ కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తఫా, జిల్లా యూత్ నాయకుడు శాఖమూరి ముఖేష్ చౌదరి, మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు పల్నాటి శ్రీను, మాజీ ఉప సర్పంచ్ మీసం రవీందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కావటి రమేష్, నాయకులు మండవ ప్రసాదరావు, దేవినేని వేణుగోపాల్ రావు, సుడి బాల్ రెడ్డి, కోరే రాములు, వల్లే రవి, ఎలగందుల దేవేందర్, నాంచారి కుమార్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జన్నారంలో సర్వే ప్రారంభించిన అధికారులు



ఖానాపూర్,నవంబర్ 8(వుదయం విలేఖరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలంలో కుల గణన సమగ్ర సర్వేను అధికారులు ప్రారంభించారు.ఈ సందర్భంగా శుక్రవారం రోజున పొనకల్ గ్రామపంచాయతీలో అధికారులు సమగ్ర సర్వేలో కుటుంబ సభ్యులను 8 పేజీలతో కూడిన 56 రకాల ప్రశ్నలకు సమాధానాలు అడిగి పూర్తి వివరాలను పొందుపరిచారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలకు సులువుగా అర్థమయ్యే భాషలోనే అన్ని రకాల ప్రశ్నలు ఉంటాయని వాటికి తడబడకుండా స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డిఆర్డిఏ పీడీ కిషన్,తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో శశికళ,ఆర్ఐ భానుచందర్,పంచాయతీ కార్యదర్శి రాహుల్,బిల్ కలెక్టర్ అనిల్ పాల్గొన్నారు.

# సల్మాన్‌కు మరోసారి బెదిరింపులు

ముంబయి : బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌కు మరోసారి బెదిరింపులు వచ్చాయి. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరును ప్రస్తావిస్తూ వచ్చిన పాటపై సల్మాన్‌కు బెదిరింపులు వచ్చాయి. ముంబయి ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కు గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి హెచ్చరించారు. ఈ పాట రచయిత ఒక నెలలోపు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని.. మరోసారి పాటలు రాయలేనివిధంగా ఉంటుందని హెచ్చరించారు. సల్మాన్‌కు ధైర్యం ఉంటే వారిని రక్షించాలని సవాలు విసిరారు. ఈ వ్యక్తులపై వర్లీ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశామని, దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు. కాగా.. సల్మాన్‌ఖాన్‌కు గతంలోనూ పలుమార్లు బిష్ణోరు గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో సల్మాన్ నివాసం ఉంటున్న బాంద్రాలోని గెలాక్సీ అపార్ట్‌మెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఇక, అంతకుముందు పన్వేల్ ఫామ్‌హౌస్‌లోకి చొరబడేందుకు కొందరు ప్రయత్నించడం అప్పట్లో కలకలం రేపింది. ఇటీవల సల్మాన్‌కు బెదిరింపులు ఎక్కువైన నేపథ్యంలో కర్నాటకలోని హావేరిలో ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే రాజస్థాన్‌లో మరో వ్యక్తిని కూడా మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్‌కు పోలీసులు అప్పగించారు.

# పత్తి కొనుగోలు కేంద్రం ను రైతులు వినియోగించుకోవాలి

## మంత్రి దామోదర్ రాజనర్సింహా





అందోల్ , ,నవంబర్08(వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని నాగ్వార్ గ్రామంలో ఎస్.బి.ఎఫ్ కాటన్ కార్పొరేషన్ శుక్రవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు.

సంగారెడ్డి జిల్లాలో మొత్తం 3 లక్షల 40 వేల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతుంది.ఈ సంవత్సరం పత్తి దిగుబడి బాగా రావడం, సకాలంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల రైతులు మేలు జరుగుతుందని తెలిపారు.పత్తి రైతులకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం విస్తృతమైన చర్యలు తీసుకుంటోంది.ఈ కేంద్రం ద్వారా పత్తి రైతులకు తమ పంటకు కేంద్ర ప్రభుత్వం అందించే సురక్షితమైన ధర అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోబడినట్లు మంత్రి తెలిపారు. రైతులు తమ పత్తిని మంచి ధరకు విక్రయించుకోవాలని సూచించారు.రైతులు తమ పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు పత్తిని బాగా ఆరబెట్టుకోవాలని సూచించారు, ఆరబెట్టడం ద్వారా పత్తి తూకం కచ్చితంగా ఉండి మంచి ధర అందే అవకాశం ఉంటుంది.తేమ శాతం 8 నుండి 12 లోపు వుండే విధంగా చూసుకోవాలమని రైతులకు మంత్రి సూచించారు.కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం పత్తి రకాలకు అనుగుణంగా,మేలు రకం పత్తి: రూ. 7521, మధ్య రకం పత్తి: రూ. 7471, మూడోవ రకం పత్తి: రూ. 7121 ధరలు ఉన్నాయని తెలిపారు.ఈ ధరలు మార్కెట్‌లో రైతులకు మంచి ఆదాయాన్ని అందించే అవకాశం కల్పిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకురావడం ద్వారా సురక్షితమైన ధరలను పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ పత్తి కొనుగోలు కేంద్రం నందు రైతులకు అవసరమైన సౌకర్యాలు, ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు.సిసిఐ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా , వ్యవసాయ, మార్కెట్ , రవాణా శాఖ అధికారులందరూ సహకరించేందుకు సిద్ధంగా ఉంటారని మంత్రి స్పష్టం చేశారు. రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు.ఈ పత్తి కొనుగోలు కేంద్రం ను రైతులు వినియోగించుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జగదీష్, ఆర్.డి.ఓ రామిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఏ.డి.ఏ సత్యనారాయణ, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



బెల్లంపల్లి, నవంబర్08 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండల కేంద్రంలోని ఐబీ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈసా, మాజీ ఎంపిపి సిరంగి శంకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కార్యకర్తలు, అభిమానులు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి సీఎం రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మాసాడి తిరుపతి, సీనియర్ నాయకులు తాళ్లపల్లి శంకర్ గౌడ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దుర్గం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఎం ఎజెండా




మందమర్రి, నవంబర్ 8 (వుదయం విలేఖరి): మందమరిలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)మంచిర్యాల జిల్లా 3 వ మహాసభలు మందమర్రి నందు టీ ఎన్ వి రమణ కామ్రేడ్ గోమాస ప్రకాష్ సిపి(ఐ)ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అధ్యక్షతన శుక్రవారం రోజు మందమరిలోని శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ లో జిల్లా 3 వ మహాసభ జరిగింది. ఈ మహాసభకు పాలడుగు భాస్కర్ సిపి(ఐ)ఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమంచిర్యాల జిల్లా పారిశ్రామిక జిల్లాగా, అభివృద్ధికి అవకాశం మెండుగా ఉన్న ఎనుకబడిన జిల్లాగానే ఉంది.6 మండలాల్లో సింగరేణి,మిగితా మండలాలు వ్యవసాయమే ప్రధానంగా ఉంది.పర్యాటక ప్రాంతాలు,అటవీ సంపద,ప్రాణహిత,కాళేశ్వరం నదులు,ఎల్లంపల్లి ప్రాజెక్టు ఉన్న జిల్లాకు చుక్క నీరు అందడం లేదు.గత,ప్రస్తుత పాలకులు తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చెయ్యకపోవడం వల్ల జిల్లాకు సాగు,త్రాగు నీరు అందకుండా పోయింది.మరో ప్రక్క ఓపెన్ కాస్ట్ ల వల్ల,వ్యవసాయ రంగంలో వాడుతున్న మందుల వల్ల కాలుష్య పర్యావరనం దెబ్బతినడం,మరో ప్రక్క ఆహారం,కూరగాయలు,నిత్యావసర సరుకుల,మందుల కల్తీ పెరిగి ప్రజలు నిత్యం అనారోగ్యాలకు గురౌతున్నారు.సరైన ప్రభుత్వ వైద్యం అందక బాధితులు ప్రయివేట్ ఆసుపత్రులను ఆశ్రమించి దోపిడీకి గురౌవుతున్నారు.కొంత మంది రాజకీయ నాయకుల స్వార్థానికి యువత గంజాయి,మద్యానికి అలవాటుపడి తమ భవిష్యత్తును కోల్పోతున్నారు.మహిళలపై హింస, వరకట్నం వేదింపులు,హత్యలు,ప్రేమ పేరుతో మోసాలు పెరిగాయి.జిల్లా వ్యాప్తంగా కుల వివక్షత పేరుతో అనాగరిక చర్యలు కొనసాగుతున్నాయి.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు నోచుకోవడం లేదు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సం.రాలు గడిచిపోయిన ఇళ్లు,త్రాగు నీరు,రావాణ సౌకర్యం లేని ప్రాంతాలున్నాయి.సాగు భూములకు పట్టాలు,హక్కు పత్రాలు రాకపోవడం వల్ల నిత్యం సాగుదారులు ఇబ్బందులకు గురౌతున్నారు.ఆదివాసీ కొలం నాయకపోడ్ కోయ తదితర తేగలపై అటవీ శాఖ అధికారుల దాడులు పెరుగుతున్నాయి. చేతి వృత్తి దారులు వెనుకబడి ఉన్నారు. విరికి ప్రభుత్వం ప్రోత్సాహం లేక వెనుకబడి ఉన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలు అమలులో లేవు. కేవలం ఫ్రీ బస్సు ను మాత్రం అమలు చేస్తున్నారు ఇందులో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం వాళ్ళ రాష్ట్ర ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు.అలాగే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల జీవోలను విడుదల చేయకపోవడంతో పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు లేక కుటుంబాలను పోషించుకోలేక సతమతమవుతున్నారు. పై సమస్యల పరిష్కారం, జిల్లా అభివృద్ధికై భవిష్యత్తులో సిపిఐ (ఎం) అధ్వర్యంలో జరిగే పోరాటాలు,ఆందోళనలకు జిల్లా ప్రజలు సిద్ధం కావాలని.సిపిఐ (ఎం) మంచిర్యాల జిల్లా 3 వ మహాసభ జిల్లా ప్రజలకు పిలుపునిస్తుంది.ఈ కార్యక్రమంలో పైళ్ల ఆశయ్య సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు, సంకె రవి జిల్లా కార్యదర్శి, కనికరపు అశోక్, దాసరి రాజేశ్వరి, ఎర్మ పున్నం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా సీనియర్ నాయకులు సత్యనారాయణ, కమల కుమారి, నర్సింగారావు, జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్, దుంపల రంజిత్ కుమార్, బోడేంకి చందు, గోమాస అశోక్, దాగం రాజారాం, జిల్లాలోని పార్టీ సభ్యులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ...

–జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



కోరుట్ల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలంలోని సిరికొండ బొమ్మెన గ్రామాలల్లో భీమారం మండలంలోని మన్నెగూడెం దమ్మన్నపేట వల్లంపల్లి గ్రామాలలో ఫ్యాక్స్ ఐకేపీ సెంటర్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్బంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉందని తనిఖీ చేశారు సంబంధిత ఏఈఓ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుందని తెలుసుకున్నారు ధాన్యం కుప్పలు మ్యాచ్ రు వచ్చిన వెంటనే తూకం వేసి రైస్ మిల్లకు తరలించాలని సూచించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని తేమ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు వేగవంతంగా కొనుగోలు చెయ్యాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు ఈకార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి ఎమ్మార్వో వసంత డిఆర్డిఓ రఘు వరుణ్ జిల్లా పౌరసరఫల అధికారి జితేందర్ రెడ్డి జిల్లా మేనేజర్ జితేందర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ ఎస్ఐ ని కలిసిన జనసేన నేత...

కోరుట్ల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ గా పూర్తి భాద్యతలను చేపట్టిన మల్లేశం ను జగిత్యాల జనసేన నియోజకవర్గ




ఇంచార్జ్ బెక్కం జనార్దన్ మర్యాద పూర్వకంగా కలిశారు అనంతరం పూలబొకే అందించి శాలువాతో సత్కరించారు జగిత్యాల జిల్లా కావడంతో రోజు రోజుకు జగిత్యాల పట్టణంపై ఒత్తిడి పెరుగుతోందని ట్రాఫిక్ ఫ్రీ జగిత్యాల గా మార్చాలని జనార్దన్ ట్రాఫిక్ ఎస్ఐ ని కోరారు

# పట్టభద్రుల ఎన్నికలలో బీసిలకు అవకాశం కల్పించాలి...

-తెలంగాణ బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపికృష్ణ

కోరుట్ల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) త్వరలో జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ కమ్యూనిస్టు పార్టీలు బిసి అభ్యర్థులకే ఎమ్మెల్సీ టికెట్టు కేటాయించాలని బిసి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి షికారి గోపికృష్ణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తుమ్మనపెల్లి రాజేంద్రప్రసాద్ లు సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు అన్నీ రాజకీయ పార్టీలు బీసీ వ్యతిరేక వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు అర్థబలం అంగ బలం అంటూ అగ్రకులాలకు కేటాయించారని అదే పనిగా బీసీలకు అన్యాయం చేస్తూపోతే సహించేది లేదన్నారు సామాజిక వర్గానికి జనాభా ప్రకారం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచిన బిసి లకు ఏ రంగంలో కూడా న్యాయం జరగడం లేదన్నారు రాజకీయంలో బిసి ల ప్రాతినిద్యం 14శాతం దాటలేదని కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వారా తెలిసిందేనన్నారు ప్రజాస్వామ్య వ్యవస్థలో 56 శాతం జనాభా గల బిసి లకు రాజకీయ రంగంలో 14 శాతం ఉద్యోగ రంగంలో 9 శాతంమే అన్నారు మన దేశంలో పీడిత కులాలను ఇంకా అణచి వేయడానికి చూస్తున్నారన్నారు రాజ్యాంగ సవరణ చేపట్టి కేంద్ర విద్యా ఉద్యోగ రిజర్వేషన్లు బిసి ల జనాభా ప్రకారం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు పంచాయతీరాజ్ సంస్థలో బిసి రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు



పెంచుతూ రాజ్యాంగ భద్రత కల్పించి విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్‌ను తొలగించాలని కోరారు బిసి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలన్నారు ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టి రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలన్నారు కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని జనాభా లెక్కల లో బిసి కులాల వారి లెక్కలు సేకరించాలని కోరారు ఈ డిమాండ్ల పై జాతీయ స్థాయి ఉద్యమం చేపట్టాలని నిర్ణయించునట్లు శికారి గోపి కృష్ణ తెలిపారు

# ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

కోరుట్ల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జగిత్యాల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగుతోందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణ విముక్తి చేయడం కోసమే 18 కోట్ల రుణమాఫీ అమలు చేయడం జరిగిందన్నారు 18 కోట్ల రుణమాఫీ దేశ చరిత్రలో ఎక్కడా లేదన్నారు నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కల్పనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు జగిత్యాల పట్టణ అభివృద్ధికి 25 కోట్ల తుఫిడ్ నిధులు మంజూరు చేయడం జరిగిందని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌలిక సదుపాయాల కల్పనకు 30 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు 20వేల జనాభా నేడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసించే అవకాశం కలిగిందన్నారు జగిత్యాల వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి ఒక కోటి 70 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని మహిళా డిగ్రీ కళాశాలకు కేంద్ర రాష్ట్ర భాగస్వామ్యంతో ఐదు కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు ఎస్సీ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల కు మంజూరు చేసిన 2004 పై అడ్మిషన్ సీట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తీసుకురావడం జరిగిందని రాయికల్ పట్టణంలో ఐదు కోట్లతో తుఫీడ్ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నామన్నారు 10 కోట్లతో దళితవాడలో సీసీ డ్రైనేజీలు అభివృద్ధి పనులు మంజూరు చేయబడ్డాయని 15 కోట్ల గ్రామీణ రోడ్లకు నిధులు రానున్నాయన్నారు గిరిజనులు తండాలు పాఠశాలల అభివృద్ధికి ఒక కోటి 60 లక్షల నిధులు మంజూరయ్యాయి అన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలో గిరిజన విద్యార్థులకు కేటాయించిన హాస్టల్ ఏర్పాటుకు కృషి చేస్తానని కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందన్నారు అందరి సహకారంతో జగిత్యాల పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ల



ఆయురారోగ్యాలతో సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని కోరుకుంటున్నానన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ సీనియర్ నాయకులు గిరి నాగభూషణం రవీందర్రావు బాల ముకుందం కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు జగిత్యాల నియోజకవర్గ వివిధ హెూదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మెట్పల్లిలో ముఖ్యమంత్రి ౦వంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

మెట్ పల్లి నవంబర్ 08 (వుదయం విలేఖరి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేపట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి హెూదాలో తొలిసారి జన్మదిన కార్యక్రమాన్ని జరుపుకోవడం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని 9 నెలల పాలనలో ఇచ్చిన హామీలను సాధ్యమైనంతవరకు నెరవేర్చిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సందిళ్ల మల్లేష్ పటేల్ పట్టణ మాజీ అధ్యక్షులు ఖమ్మం నాగరాజు 11వ వార్డు కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకులు దేశాల రాజారెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం అదే గ్రామంలో దమ్మ నరేందర్ కుమారుల పుట్టువంచల కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ మీద హెూదా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

–జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్



కోరుట్ల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అనే కార్యక్రమం జిల్లాలో కొనసాగుతోంది దాన్ని ఆసరాగా తీసుకొని కొంతమంది సైబర్ నేరగాళు అపరిచిత వ్యక్తులు మీ మీ ఇండ్లలోకి వచ్చి ఆధార్ కార్డులు గానే బ్యాంకు పాస్బుక్కులు గాని అడిగితే ఇవ్వకుండానే ఫోన్ నెంబరు గాని ఓటీపీలు గాని చెప్పకండని జిల్లా ప్రజలకు సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు

# సామాజికవేత్త రక్తదాన సంధాన కర్త ప్రాణదాత కటుకం గణేష్ కు ఆత్మీయ సన్మానం

కోరుట్ల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) అంజలి మీడియా గ్రూప్ అందరి టీవీ 10వ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా రత్న-2024 అవార్డును అందుకున్న సామాజికవేత్త రక్తదాన సంధానకర్త ప్రాణదాత కటుకం గణేష్ ను కోరుట్ల స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు కోరుట్ల పట్టణ సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం ఎవ్వరికి రక్తం అవసరం ఉన్న రక్తం దొరకక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించిన తరువాత రక్తదానంపై యువతతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంతో కోరుట్ల పట్టణంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో



రక్తం ఇవ్వడానికి యువత ముందుకు వస్తున్నారని వారు పేర్కొన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలలో అవసరం ఉన్న వారికి రక్తాన్ని రక్త దాతలతో ఇప్పించిన గణేష్ ఎన్నో అవార్డులను తీసుకోవడమే కాకుండా జాతీయ స్థాయి సేవా రత్న అవార్డును అందుకొని కోరుట్ల పట్టణానికే కీర్తి ప్రతిష్టలు తెచ్చాడని పలువురు కొనియాడారు అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని అత్యవసర సమయంలో రక్తదానం చేస్తే వారి ప్రాణాలను కాపాడవచ్చునని అదే విధంగా అత్యవసర సమయంలో యువత ముందుండి ఎంతో మంది ప్రాణాలు కాపాడాలని వారు పేర్కొన్నారు ఈకార్యక్రమంలో స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాన భూమయ్య ఉపాధ్యక్షులు రుద్ర నాగరాజు సంయుక్త కార్యదర్శి వెంకట నర్సయ్య కార్యవర్గ సభ్యులు భూపెల్లి నగేష్ సుతారి రాములు ముల్క ప్రసాద్ రాచకొండ పెద్ద దేవయ్య సాంబారు మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మెట్పల్లి లో నవంబర్ 9,10 ఖాత్ మే నభువత్ వర్క్ షాప్ ను విజయవంతం చేయండి...

మెట్ పల్లి నవంబర్ 08 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణంలోని బిస్మిల్లా మస్జిద్ లో ఈనెల 9,10 వ తేదీన ఉమ్మడి జిల్లా వర్క్ షావ్ సభ ను విజయవంతం చేయాలని సౌదీ అరబ్ లో ఉన్న ప్రవాస భారతీయులు మౌలానా షాఫిక్ ఉర్ రహేమాన్ అసది షేక్ ఉస్మాన్ మొహమ్మద్ అజహార్ ఉద్దీన మొహమ్మద్ ఖలీల్ మెట్ పల్లి కోరుట్ల ముస్లిం సో ద ం ల ం కోరుచున్నానన్నారు



# ఆర్బిఐ రాష్ట్రస్థాయి పోటీలకు రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు ఎంపిక...

కోరుట్ల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల రామకృష్ణ డిగ్రీ పీజీ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తోట ప్రవళిక మామిడిపల్లి నవ్య ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 90 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా దేశ వ్యాప్తంగా ఆన్లైన్లో నిర్వహించిన ఆర్బిఐ క్విజ్ ప్రోగ్రాంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర స్థాయి ఆర్బిఐ క్విజ్ పోటీలకు ఎంపికయ్యారు వీరు నవంబర్ 18న హైదరాబాదులో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి ఆర్బిఐ క్విజ్ పోటీలలో ప్రత్యక్షంగా పాల్గొననున్నారు ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్ లు అభినందించారు ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ క్విజ్ పోటీలు విద్యార్థులలోని ప్రతిభను వెలికి తీయడానికి ఉపయోగపడతాయని రాష్ట్ర స్థాయిలో సైతం ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించాలని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు ఈకార్యక్రమంలో జగిత్యాల లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ కుమార్ ఎఫ్ఎల్ సి మధుసూదన్ మేడిపల్లి సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు నాగేంద్రప్రసాద్ నవీన్ కళాశాల డైరెక్టర్ గాడిపెల్లి హరిప్రియ అంజయ్య గౌడ్ అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు



# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

నిర్వహించారు ఈ సందర్భంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఉద్దేశించి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై పోలీస్ శాఖ పనితీరు వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవాలన్నారు విద్యార్థులు పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి అది ప్రజలకు శాంతిభద్రతల విషయంలో ఈ విధంగా ఉపయోగపడుతుంది దాని ఫంక్షన్ ఏ విధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు పోలీసులు అనుసరిస్తున్న నూతన సాంకేతిక విధాన గురించి వివరించారు ఏదైనా సైబర్ క్రైమ్ జరిగినప్పుడు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 19304 కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ తో పాటు పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# కథలాపూర్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

కోరుట్ల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనిమిదో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేసుకొని జన్మదిన వేడుకలను నిర్వహించారు పేరది ప్రశ్నకు నిలువెత్తు రూపం ఆయనే ఆయన పిలుపు ఓ ప్రభంజనం ఆయన మాట అంతులేని ధైర్యం అన్యాయాన్ని సహించలేడు అక్రమాలను చూస్తూ ఊరుకోలేడు అన్న అంటే చాలు కదిరిపోతాడు ఎక్కడైనా నేనున్నానంటాడు ఆయన్ను అభిమానులు కొడంగల్ పులిబిడ్డ అని పిలుచుకుంటారు కార్యకర్తలు ఆయనను మిస్సైల్ అని పొంగిపోతుంటారు తెలంగాణ రాజకీయ కురుక్షేత్రంలో కేసిఆర్ రాజకీయ కుట్రను చేరిస్తూ ముందుకు సాగుతున్న అభినవ అర్జునుడు నాలుకోట్ల జనం మెచ్చిన అతికొద్ది నాయకులు ఆయన ఒకరు ఆయనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆయన పుట్టినరోజు సందర్భంగా కథలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఒక గొప్ప పండుగలా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తొట్ల అంజయ్యలు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులతో తెలంగాణ రాష్ట్ర పరిపాలన పగ్గాలను చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కొరకు మొదలుపెట్టిన ఏ సంక్షేమ పథకం కూడా ఆగడానికి వీలులేదని కృత సంకల్పంతో ప్రభుత్వమిచ్చిన 6 గ్యారంటీ లతోపాటు ఆరోగ్యశ్రీని పది లక్షల రూపాయలకు పెంచుతూ పేద ప్రజలకు అపర్ణ హస్తంగా అత్యవసర సందర్భాల్లో ఎల్ఓసిలు మంజూరు చేస్తూ ఒకే రోజు ఏడు ఎల్వోసీలు 17 లక్షలకు పైగా రూపాయలను ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ రేవంత్ రెడ్డి మంజూరు చేయడం జరిగింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇలాంటి సంక్షేమ పథకాలు నిరంతరం అమలు చేస్తుంటారని ప్రజల అభిమానంతో ఇంకా మరెన్నో



ఉన్నత అధికార శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామన్నారు ఈ పుట్టినరోజు వేడుకల్లో రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి కల్లెడ గంగాధర్ రాష్ట్ర చేనేత కార్యదర్శి పులి హరిప్రసాద్ మండల ఎస్సీ సెల్ కన్వీనర్ పంబాల శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యభిచాల సత్యనారాయణ పుంద్ర నారాయణరెడ్డి అనంతరెడ్డి లింగారావు సత్యనారాయణ శేఖర్ చిన్నారెడ్డి ఉరుమళ్ళ చారి ఎండి మొయినోద్దీన్ జవాజి చౌదరి అంజయ్య తిరుపతిరెడ్డి వేముల కృష్ణ తలారి మోహన్ అశోక్ అరుణ్ రాములు నీలకంఠం కాంగ్రెస్ పార్టీ వివిధ హొూదా నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని పుట్టినరోజు వేడుకలు జరుపుకొని అనంతరం టపాసులు పేల్చి ఒక పండుగ వాతావరణం ఏర్పాటు చేసుకున్నారు

# అభివృద్ధి ప్రధాత సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

-అండర్ 17 వాలీబాల్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో రాణించిన అఫ్రోజ్...
-సీఎం పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా అఫ్రోజ్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు...





కోరుట్ల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర పున:నిర్మాణ బాధ్యతను అకుంఠిత దీక్షతో నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వ రథసారథి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ నాయకులు సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల సూచనలతో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సమర్థ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమంలో తెలంగాణ ముందు వరుసలో ఉండేలా కృషి చేస్తున్న ప్రజా నాయకుడు రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు అండర్ 17 వాలీబాల్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో రాణించిన ముహమ్మద్ అఫ్రోజ్ ను సీఎం పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్ కాంగ్రెస్ కుటుంబం సభ్యులతో కలిసి సన్మానించారు ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నబీ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కటుకం రాజేశ్ ఆలయ ధర్మకర్తలు పిట్టల రమేష్ ధ్యాగ రాజిరెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిట్టి బాబు మాజీ ఎంపిటిసి బర్కం నర్సయ్య మాజీ ఉప సర్పంచ్ విట్టల రవీందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ధ్యాగ గంగాధర్ ధ్యావనపల్లి గోపి పిట్టల శ్రీధర్ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బక్కన్న రహీమ్ పిట్టల శ్రీను సయ్యద్ పడాల రవి గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు యాకూబ్

బర్కం లింగన్న బర్కం నారాయణ పిట్టల వెంకటి బర్కం వెంకట్ నారాయణ బర్కం నర్సయ్య పంబాల వెంకట్రాములు బలుసు నారాయణ బర్కం గంగాధర్ పంబాల వెంకటేశం ఇస్మాయిల్ పంబాల ప్రవీణ్ నారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హొూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...



కోరుట్ల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు ల ఆదేశాల మేరకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేసుకొని జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నారు ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి సభ్యులు పల్లెపు రాజు అల్లాడి శ్రీను పడాల కవిత లచ్చయ్య శ్రీరాముల అమరేందర్ మహమ్మద్ అయ్యుబ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ జగిత్యాల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు సరికెళ్ళ నరేష్ మ్యాదరి లక్ష్మణ్ పైడిమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు మర్రి జనార్దన్ నాయకులు రసూల్ అయిండ్ల గణేష్ పల్లపు అశోక్ తెడ్డు విజయ్ సమీద్ తోట్ల మహేష్ బింగిసారం శివ తదితరులు పాల్గొన్నారు

# మెట్ పల్లి లో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టేది..?

**-కమిషనర్ ఆదేశాలు బేఖాతరు...**
**-మున్సిపల్ కాంట్రాక్టర్ అక్రమ కట్టడానికి పూర్తి సహకారం...**
**-కింది స్థాయి సిబ్బంది చేతి వాటం...**
**-నోటీసు ఇచ్చిన నో ప్రాబ్లమ్...**
**-దర్జాగా నిర్మాణ పనులు కొనసాగింపు...**

మెట్ పల్లి నవంబర్ 07 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కట్టడాలు యథేచ్ఛగా జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి రోడ్లను కబ్జా చేసి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి మున్సిపల్ కాంట్రాక్టర్ ఎటువంటి అనుమతి లేకుండా పాత ఇంటిపై కొత్త నిర్మాణం చేపట్టాగా మున్సిపల్ అధికారులు పూర్తి సహకారం చేసినట్టు పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయి మరికొందరు ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్థులు నిర్మాణం చేపడుతూ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు ప్రభుత్వ అనుమతి లేకుంటే అక్రమ కట్టడాలను నిర్మిస్తే చర్యలు తీసుకోవాలని సూచించినా అధికారులు మాత్రం నిద్రమత్తు వదలడం లేదు మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కట్టడాలపై అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారు మున్సిపాలిటీ పరిధిలో అధికారులు క్షేత్ర స్థాయిలో తిరిగి అక్రమ కట్టడాలను గుర్తించాల్సింది పోయి కార్యాలయాల కుర్చీలకే పరిమితం అవుతున్నారు కింది స్థాయి మున్సిపల్ కాంట్రాక్ట్ ఉద్యోగులు అక్రమంగా నిర్మిస్తున్న గృహ యాజమానుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ అక్రమ కట్టడాల గురించి సమాచారం ఇవ్వడం లేదని తెలుస్తోంది కాలనీ వాసులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఫిర్యాదు చేసినా నామమాత్రపు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు టౌన్ ప్లానింగ్ సిబ్బంది అక్రమార్కులకు కొమ్ము కాస్తూ మున్సిపల్ కమిషనర్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ విధులను దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి పార్కింగ్ లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు కాసులకు కక్కుర్తి పడి మున్సిపల్ సిబ్బంది చూసీ








చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కార్యాలయాల నుంచి బయటకు వచ్చి అక్రమ నిర్మణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కొరఢా ఝుళిపించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు

# అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తాం...

అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం పరిధిని మించి నిర్మిస్తే నోటిసులు జారీ చేసి వాటిని కూల్చి వేస్తాం ఎవరైనా అక్రమ కట్టడాలు చేపడితే మా దృష్టికి తీసుకురావాలి ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు నిబంధనల ప్రకారం నిర్మాణం చేపట్టాలి అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని మున్సిపల్ కమిషనర్ టి మోహన్ తెలిపారు

# విద్యుత్ మరమ్మతల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేత...

కోరుట్ల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో తేదీ 9 11 2024 రెండవ శనివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కోరుట్ల పట్టణ పెద్ద గుండు సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున ఇట్టి అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరుట్ల పట్టణ ఏఈ కోరారు

# రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు...

**-సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు...**
**-యాచకులకు ఆహార ప్యాకెట్ల పంపిణీ...**

కోరుట్ల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు ముందుగా కోరుట్ల పట్టణ సాయిబాబా దేవాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరున ప్రత్యేక పూజ అర్చన కార్యక్రమాలు నిర్వహించి నిరుపేదలకు ఆహార ప్యాకెట్లను అందజేశారు అనంతరం కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి భవన్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ ఉపాధ్యక్షులు నయీమ్ ఎండి వసీం పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత మ్యాకల నర్సయ్య ఎంబెరీ సత్యనారాయణ చిటిమెల్లి రంజిత్ గుప్త దండవేని వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుప్పాల ప్రభాకర్ తెడ్డు విజయ్ తునికి సాయి రియాజ్ ముల్క ప్రసాద్ జాగిలం భాస్కర్ బద్ది మురళి కడకుంట్ల గంగాధర్





చింత అశోక్ రూపాలత కాంగ్రెస్ పార్టీ వివిధ హొూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శని ఆదివారాల్లో ఓటర్ నమోదు ప్రత్యేక సన్నాహక దినములు...

కోరుట్ల నవంబర్ 08 (వుదయం ప్రతినిధి) వచ్చే 2025 జనవరి ఒకటి నాటికి 18 ఏళ్లు నిండుతున్న యువకులు ఇప్పటివరకు ఓటరుగా నమోదు కానీ ఆపై వయస్సు ఉన్న వారందరూ ఓటరు గుర్తింపు కార్డు పొందడం కోసం తేదీ 9 11 2024 శనివారం 10 11 2024 రోజులలో స్పెషల్ క్యాంపెయిన్ దినములు మండలంలోని 89 పోలింగ్ స్టేషన్లో వద్ద ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్ లిస్టులతో సహా బూతు లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారు కావున ప్రజలు ఓటర్ లిస్టును చూసుకొని తమ నమోదు లేదా అభ్యంతరాలు మార్పులు చేర్పుల కోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని కోరుట్ల మండల తహసిల్దార్ ఇట్యాల కిషన్ తెలియజేశారు

## జిల్లా కలెక్టర్ స్వయంగా తన నివాస గృహ సమాచారాన్ని ఎన్యుమరేటర్లకు అందించి పలువురికి ఆదర్శంగా నిలిచిన కలెక్టర్



మెదక్, ( 2024 నవంబర్ 08 వుదయం ప్రతినిధి : శుక్రవారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మెదక్ మున్సిపాలిటీ ఒకటో వార్డులో గృహాల జాబితా నమోదు మూడో రోజులో భాగంగా కలెక్టర్ నివాసగృహాన్ని సర్వే చేయడానికి వచ్చిన ఎనిమినేటర్లకు కలెక్టర్ పూర్తి సమాచారం అందించి సహకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మూడో రోజు గృహాల జాబితా నమోదు చేస్తున్నామని ఏ ఒక్క ఇంటిని వదిలిపెట్టకుండా జాబితా సిద్ధం చేస్తున్నామన్నారు. రేపటినుండి పూర్తి సమాచారంతో సమగ్ర సర్వే కొనసాగుతుందని ప్రజలందరూ సహకరించాలన్నారు. నిన్నటి వరకు గృహాల జాబితా నమోదులో భాగంగా 1613 బ్రాకులలో 1613 ఎన్యుమరేటర్ లను,167 సూపర్వైజర్లను నియమించుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో 1, లక్షా 23, వేల 326 ఇండ్ల జాబితా నమోదు చేయగా పట్టణ ప్రాంతంలో 19754 , జిల్లా వ్యాప్తంగా-01 లక్ష 43 వేల 80 ఇండ్ల జాబితా నమోదు పూర్తి చేసినట్లు చెప్పారు. గృహాల జాబితా చివరి రోజు మా ఇంటిని సర్వే నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నా భార్య సంగిరెడ్డి శ్రీజ ఇంటి యజమానిగా మున్సిపాలిటీ మెదక్, వార్డు నెంబర్ 018-ఎన్నిమరేషన్ బ్లాక్ 17120075 ఎన్యుమరేషన్ బ్లాక్ లో (ఈ డి) కుటుంబ సభ్యుల క్రమ సంఖ్య (094) ఇంటి నెంబర్-1-12-26/9 గా నమోదు చేశారన్నారు. గృహాల జాబితా నమోదుకు వచ్చిన ఎన్యుమరేటర్లకు సమగ్ర సమాచారం ఇచ్చి సహకరించామని తెలిపారు. అనంతరం మా ఇంటికి స్టిక్కర్ వేయడం జరిగిందన్నారు ప్రతి ఒక్కరూ గృహాల జాబితా సమాచారాన్ని అందించి సమగ్ర కుటుంబ సర్వే కు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కమిషనర్, జి శ్రీనివాస్ రెడ్డి, ఎన్యుమరేటర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ



వెల్దండ నవంబర్ 8 (వుద యం ప్రతినిధి ) హైదరాబాదులోని అరణ్య భవన్లో శుక్రవారం నూతనంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ కార్యాలయ ప్రారంభోత్సవానికి నాగర్ కర్నూలు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహాసభ నేతలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ని కలిసి శాలువాలు కప్పి పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్యుల పట్ల ప్రేమ అభిమానాలు కలిగి ఉన్నందున కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలోని పేద ఆర్యవైశ్యుల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తారని ఆశాభవం వ్యక్తం చేశారు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్ , కోశాధికారి శివ జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, జిల్లా ప్రచార కార్యదర్శి మిరియాల రాజయ్య, ఉప్పు ఆంజనేయులు జూలూరి సత్యనారాయణ,, ఆర్గనైజింగ్ కార్యదర్శి గంప శ్రీనివాస్, జిల్లా రాజకీయ కమిటీ వాస శేఖర్,, జిల్లా నాయకులు గోవింద్ శ్రీను, గంధ రవి,, సంబు ముత్యాలు,, కొందూరి కృష్ణయ్య , గుబ్బ, కిషన్ ,జూలూరి వీరేష్ తదితరులు పాల్గొన్నారు

## కుల గణనలో నేతకానిలు నేతకాని కులంగా నమోదు చేయించుకోవాలి : రాష్ట్ర నాయకులు జాడి గంగాధర్



జన్నారం,నవంబర్ 8(వుదయం విలేకరి) తెలంగాణ రాష్ట్రంలో జరిగే కుల గణనలో నేతకాని కులస్తులందరూ నేతకాని కులంగా నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర నేతకాని సంఘం నాయకులు,మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు జాడి గంగాధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతున్న కుల గణనకు వచ్చే అధికారులకు నేతకాని కులస్తులందరూ కులం గురించి అడిగినప్పుడు నేతకాని కులంగా నమోదు చేయించుకోవాలని, అలాగే మాతృభాష కాలంలో కూడా నేతకాని భాష అని రాయించుకోవాలని సూచించారు. ఈ సర్వేలో నేతకాని కులస్తులందరూ పాల్గొంటేనే రాజ్యాంగం ప్రకారం మనకు రావాల్సిన హక్కులు, నియామకాలు మనకు చెందుతాయని అన్నారు.

## పేదల నడ్డి విరుస్తున్న దళారి దందా.. పేట్రేగిపోతున్న బ్యాంకు దళారులు..

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్..



భూపాలపల్లి ,నవంబర్08(వుదయం ప్రతినిధి): బ్యాంకుల్లో దళారి దందా నిరుపేదల నడ్డి విరుస్తుందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనిటేకుమట్ల మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లు ఉన్నాయని,ఈ బ్రాంచీలలో దళారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నిరుపేదలను అందిన కాడికి దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకులో ఏ పని కావాలన్నా దళారులు, పనికో రేటు ఫిక్స్ చేసి ఖాతా దారులను ఇబ్బందిపెడుతున్నారని, అదేవిదంగా నూతనంగా వ్యవసాయ ఋణాలు ఇప్పిస్తామని, మరియు రెన్యువల్ చేపిస్తామని, రెన్యూవల్ చేసి ఎక్కువ డబ్బులు కూడ ఇప్పిస్తామని,అట్టి డబ్బులు కూడా మేమే కడతామని చెప్పుతూ, రెన్యూవల్ ఐనా తరువాత ఖాతాలో నుండి డబ్బులు డ్రా చేయించి, కమిషన్ తీసుకుంటున్నారని చివరికి లబ్ధిదారులకు మిగిలేది ఎం లేదని ఇంతగా దళారులు పేట్రేగిపోతున్న బ్యాంకు అధికారులు పట్టించుకోవడం లేదని, ఇకనైనా బ్యాంకు అధికారులు దళారులపైన దృష్టి సారించి, నేరుగా ఖాతా దారులకు ఋణం ఇవ్వాలని ఆయన కోరారు. మండల కార్యదర్శి ఆకునూరు జగన్ జిల్లా కమిటీ సభ్యులు కసర వేణి కుమార్ కోనంకి ఆదాము పాల్గొన్నారు.

## ముగిసిన ఛట్ పూజలు

### ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పి ఛైర్మెన్



కాగజ్ నగర్, నవంబర్8, (వుదయం ప్రతినిధి): మిని భారతదేశంగా పేరు గాంచిన కాగజ్ నగర్ లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు జీవిస్తుంటారు. అందులో భాగంగా ఉత్తర భారతీయ ప్రాంత ప్రజలు ఎస్పిఎం క్రీడా మైదానంలో సూర్యదేవుని(ఛట్) పూజలు ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం ప్రారంభమైన పూజలు శుక్రవారం సూర్యుడు ఉదయించే సమయానికి ముగిసాయి. శుక్రవారం రోజున పూజలు ముగిసే పూజ కార్యక్రమంలో మాజీ జెడ్పి ఛైర్మెన్ కోనేరు కృష్ణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్తర భారతీయ ప్రజలకు ఛట్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ కి వినతి



కాగజ్ నగర్, నవంబర్8, (వుదయం ప్రతినిధి) : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ని ఆదివాసీ కొలవార్ సేవా సంఘం నాయకులు శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా ఆదివాసీ కొలవార్ లు ఎదుర్కుంటున్న సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. కొలవార్లు ప్రధానంగా ఎదుర్కుంటున్న పివిటిజి సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కొలవార్ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మెరిపెల్లి సదాశివ, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మెరిపెల్లి బ్రహ్మయ్య , రాష్ట్ర అధ్యక్షుడు పారిపెల్లి పోచం,ఉపాధ్యక్షుడు బుర్సా రంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండిగా రవీందర్, రాష్ట్ర యూత్ కన్వీనర్ బుర్సా వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శులు తుమ్మిడి అశోక్, ఎరగటి సుధాకర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



కల్వకుర్తి నవంబర్ 8 (వుద యం ప్రతినిధి ) రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కల్వకుర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పేరుతో ప్రత్యేకంగా తయారు చేసిన కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కి భగవంతుడు ఆయురారోగ్యాలు కల్పించాలని రాష్ట్ర అభివృద్ధికి మరింత కృషి చేసే శక్తి కల్పించాలని సొంత గడ్డ అయినా కల్వకుర్తి ప్రాంతాన్ని తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, భూపతి రెడ్డి,, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,, పర్వత్ రెడ్డి, సంజీవ కుమార్ మట్ట వెంకటయ్య గౌడ్,, నారాయణ, తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులు తినిపించుకొని ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,, తక్కల్లపల్లి శేఖర్ పుల్లయ్య,, శ్రీనివాస్ యాదవ్, రమేష్, మల్లేష్, శంకర్ నాయక్, పోలరాజు, రామస్వామి, రషీద్, అలీ సాబ్, తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దేవాదయ శాఖ మంత్రి కొండా సురేఖ మరియు మై హెూమ్ సిమెంట్ ఇండస్ట్రీస్ ని ఆహ్వానించిన పద్మశాలి దేవాలయ కమిటీ





మేళ్లచెరువు /హుజూర్నగర్ నవంబర్ 8 (వుదయం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానము నందు నూతనంగా నిర్మిస్తున్న ఈనెల 18వ తారీఖున జరిగే మార్కండేయ సహిత బద్రావతి భావనారుషి దేవాలయ ప్రతిష్ట మహెూత్సవమునకు తెలంగాణ అటవీ పర్యావరణ మరియు దేవాదయ శాఖ మాత్యులు కొండా సురేఖను మరియు మై హెూమ్ ఇండస్ట్రీస్ తరపున పర్సనల్ డిపార్ట్మెంట్ జి.ఎం కే.నాగేశ్వరరావుని ఆహ్వానించడం జరిగింది. ఇందుకు వారు సానుకూలంగా స్పందించారు. మున్ముందు పద్మశాలీయులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని భరోసా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు సామిలేటి రంగారావు,మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మిట్టకోలు.సాయికుమార్, గ్రామ అధ్యక్షులు అవ్వారు.రాజు, మామిడి.కొండలు, ఎలగందుల.మధు,మామిడి.గణేష్,చిలుకూరి.శివ,చీదిరాల,ఎలమంద,గద్దె.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసహనం వ్యక్తం చేసిన రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్



మెదక్, ( 2024 నవంబర్ 08 వుదయం ప్రతినిధి : రామాయంపేట పట్టణంలోని మార్కెట్ కమిటీని తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ డి.ఎస్ చౌహన్ తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆయన సూచించారు. సెంటర్ నిర్వాహకులు సరిగ్గా పని చేయడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తనిఖీల్లో భాగంగా రామాయంపేట మార్కెట్ కమిటీని తనిఖీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్ర సివిల్ సప్లైకమిషనర్ తో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు హరికృష్ణ, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు: పిసిసి అధికార ప్రతినిధి తాటిపర్తి శైలేందర్ రెడ్డి



వెల్గటూర్,నవంబర్ 8 (వుదయం విలేఖరి): ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, రానున్న రోజుల్లో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తారని పిసిసి అధికార ప్రతినిధి ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు తాటి పర్తి శైలెందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన స్వామి పురస్కరించుకొని కేకు కట్ చేసి స్వీట్స్,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి జితేందర్ రెడ్డి గోపిక, వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్,ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ లు తిరుపతి, మంజుల యూత్ అధ్యక్షులు రమేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రావు, నియోజక వర్గ అధికార ప్రతినిధి విజయ్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి రమేష్ ,బీసీ మండల అధ్యక్షులు ఉదయ్ గౌడ్,డైరెక్టర్ ప్రవీణ్,సోషల్ మీడియా ఇంచార్జి వెంకటేష్,గ్రామ శాఖ అధ్యక్షులు రాజయ్య ,రవి రెడ్డి భూమయ్య కోటి జనార్దన్ రాకేష్,సంతోష్ నాయకులు నరేష్ గౌడ్,శ్రీను,నర్సయ్య, రాకేష్ శశి లక్ష్మణ్, సందీప్ మల్లేష్,రవి,శ్రీను ,సురేష్ నరేష్ ,పోచయ్య, రజిని,సాయి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులు ఓటర్ గా నమోదు చేసుకోండి




మెదక్, ( 2024 నవంబర్ 08 వుదయం ప్రతినిధి : రామాయంపేట మండలంలో 2025 జనవరి ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారందరూ ఓటర్ గా నమోదు చేసుకోవాలని మండల ఎమ్మార్వో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల ఎమ్మార్వో రజని కుమారి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండి ఓటుహక్కు లేని వారు, మార్పులు చేర్పుల కోసం కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటి చిరునామా మార్పు, కొత్త ఓటర్ గుర్తింపు కార్డు, దివ్యాంగుల గుర్తింపు తదితరాల కోసం కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

## ఐకెపి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి




లక్షెట్టిపేట నవంబర్ 8: (వుదయం ప్రతినిధి) మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు 18 గ్రామాల్లోఐకెపి కేంద్రాలను ప్రారంభించడం జరిగినది.. రైతులు ఐకెపి ధాన్యం కోలుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చంద్ తెలిపారు. రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, మండల అధ్యక్షులు పింగళి రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమెల రాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకతి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం చిన్నయ్య, బియ్యాల తిరుపతి, ముత్తెసుధాకర్, గ్రామ అధ్యక్షులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## సమగ్ర కుటుంబ సర్వేను అధికారికంగా ప్రారంభించిన అధికారులు



బెల్లంపల్లి, నవంబర్08 (వుదయం ప్రతినిధి) తాండూర్ మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేను అధికారికంగా ప్రారంభించిన అధికారులు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన సమాజిక రాజకీయ ఆర్థిక విద్యా ఉపాది సర్వేను జిల్లా కలక్టర్ ఆదేశాల మేరకు పంచాయతి కార్యదర్శులకు సర్వే మెటీరియల్ ఇవ్వడం ద్వారా అధికారికంగా ప్రారంభించడం జరిగింది, నేటి నుండి పది రోజుల పాటు 15 గ్రామపంచాయతి లలో ఇల్లు ఇల్లు తిరిగి 75 ప్రశ్నల ద్వారా సమాచారం సేకరించి అందిస్తారు ఆ సమాచారం అంతా ప్రభుత్వ ఆదేశానుసారం ఆన్లైన్ లో పొందుపర్చడం జరుగుతుంది అని అన్నారు. దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపీఓ అనిల్ కుమార్, ఎ ఎస్ ఓ శ్రీనివాస్, కార్యదర్శులు, ఎన్యుమారేటర్లు పాల్గొన్నారు.